ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -105 పేజీలు - 08 వెల - 03/- ఆదివారం 27 జూలై 2025

# పురుషులకూ గర్భనిరోధక మాత్రలు

**పురుషులకు గర్భనిరోధకంలో కొత్త శకానికి నాంది**

గర్భనిరోధక మాత్ర వైసీటీ 529..
మొదటి మానవ పరీక్షలో సంచలన విజయం!
హార్మోన్లపై ఎలాంటి ప్రభావం చూపకుండానే
స్పెర్మ్ ఉత్పత్తిని నిలిపివేసిన మాత్ర
వాడటం ఆపేశాక యథావిధిగా స్పెర్మ్ ఉత్పత్తి


2లో.

## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

**'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే**

**ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం**

**మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు**

**దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం**


2లో.

# ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యం

## సింగపూర్ వెళుతున్నాం: సీఎం చంద్రబాబు

**5 రోజుల పాటు సీఎం చంద్రబాబు బృందం పర్యటన**

**సింగపూర్ ను అత్యంత విలువైన భాగస్వామిగా పేర్కొన్న చంద్రబాబు**

**బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని ఆశాభావం**

అమరావతి,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం నేడు సింగపూర్ వెళుతోంది. ఈ పర్యటన ఐదు రోజుల పాటు సాగనుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ఈ రాత్రికి సింగపూర్ వెళుతున్నామని వెల్లడించారు. అభివృద్ధిలో తమకు అత్యంత విలువైన భాగస్వామి, శక్తిమంతమైన తెలుగు సమాజానికి నెలవుగా ఉన్న దేశం సింగపూర్ అని కొనియాడారు.
"రేపు సింగపూర్ మంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పోరా సభ్యులను కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో సింగపూర్ ఒక కీలక భాగస్వామిగా ఉంది. ఆసియాలో అత్యంత అభివృద్ధి చెందినమిగతాది 2లో...



# తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్..!

## విద్యార్థుల ఆత్మహత్యలపై కదిలిపోయిన సుప్రీంకోర్టు..

**నివారణకు సంచలన మార్గదర్శకాలు**

**దేశంలోని ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు**

**ఆత్మహత్యల నివారణకు 15 సమగ్ర మార్గదర్శకాలు విడుదల చేసిన సుప్రీంకోర్టు**

**ఎన్‌సీఆర్బీ 2022 డేటా ఆధారంగా జారీ**

**విశాఖపట్నంలో 'నీట్' విద్యార్థి ఆత్మహత్యపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశం**

అమరావతి,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** దేశంలోని విద్యా సంస్థల్లో ఆందోళనకరంగా పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మద్దతు అందించేందుకు ఉద్దేశించిన 15 సమగ్ర మిగతాది 2లో...



## సిద్ధాంతాల స్థానంలో 'స్విగ్గీ పాలిటిక్స్'



**ప్రమాదంలో ప్రజాస్వామ్యం**

**విద్యార్థి రాజకీయాలను ప్రోత్సహించాలి**

**తెలంగాణ ఏర్పాటులో జైపాల్‌రెడ్డి పాత్ర కీలకం**

**: డెమోక్రసీ అవార్డు వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** దేశ రాజకీయాల్లో సైద్ధాంతికపరమైన అంశాలు కాకుండా మేనేజ్‌మెంట్ రాజకీయాలు ముందుకొచ్చాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీకైనా ఆయువు పట్టుగా ఉన్న కార్యకర్తల స్థానంలో వాలంటీర్ వ్యవస్థ వస్తోందనీ, ఇది దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమని హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ కృష్ణలో ఇప్పాకారు, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రముఖ ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయనీ, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని ఆందోళన వ్యక్తం చేశారుమిగతాది 2లో...

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

## హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు

పనాజి,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు.మిగతాది 2లో...



## ఆందోళనకరంగా ఎపి ఆర్థిక పరిస్థితి

**కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్ట్**


2లో.

# రహదారులు.. రక్తసిక్తం




2లో.

**చౌటుప్పల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**

**లారీని ఢీకొట్టిన కారు.. ఇద్దరు డీఎస్పీలు మృతి**

**ఇంటెలిజెన్స్ వింగ్ లో పనిచేస్తున్నట్లు గుర్తింపు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం**

**షాదగర్ లో బైకును ఢీకొన్నట్యాంకర్**

**స్పాట్ లోనే తండ్రి, కుమార్తె దుర్మరణం**

# వారి లెక్కలు తేలుస్తాం

**రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు**

**వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా**

**మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం**

**బిఆర్‌ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** :తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు.మిగతాది 2లో...



# తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్..!




అమరావతి,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయస్థానం తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ అకాడమీలు, హాస్టళ్లు సహా అన్ని విద్యా సంస్థలకూ వర్తిస్తాయి. విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, సంస్థాగత మద్దతు లోపం వల్లే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్

"విద్యా సంస్థల్లో తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, నియంత్రణ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి" అని సుప్రీంకోర్టులోని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా "పరీక్షల సమయంలో, విద్యా సంవత్సరం మార్పు సమయంలో చిన్న బ్యాచ్‌లకు ప్రత్యేక కౌన్సెలర్లు లేదా మెంటార్లను నియమించాలి. వారు గోప్యంగా మద్దతును అందించాలి" అని కోర్టు ఉద్ఘాటించింది.

**కీలక మార్గదర్శకాల వివరాలు:**

**సుప్రీంకోర్టు జారీ చేసిన 15 మార్గదర్శకాలలో ముఖ్యమైనవి:**

మానసిక ఆరోగ్య శిక్షణ: బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సంవత్సరానికి రెండుసార్లు తప్పనిసరి మానసిక ఆరోగ్య శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక సహాయం, ఒత్తిడి సంకేతాల గుర్తింపు, స్వీయ-హాని సందర్భాల్లో స్పందన, సరైన సహాయానికి రిఫరల్ ప్రక్రియలపై దృష్టి ఉంటుంది.

వివక్ష రహిత విధానం: విద్యార్థులతో సున్నితంగా, సమగ్రంగా వ్యవహరించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

ఫిర్యాదుల కమిటీ: లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి. బాధిత విద్యార్థులకు తక్షణమే మానసిక-సామాజిక మద్దతు అందించాలి.

**సెన్సిటైజేషన్ కార్యక్రమాలు:** తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, జీవన నైపుణ్యాలను విద్యా కార్యకలాపాల్లో భాగంగా చేర్చాలి.

సూసైడ్ హెల్ప్‌లైన్: టెలి-మానస్ వంటి జాతీయ సూసైడ్ హెల్ప్‌లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్లలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ప్రదర్శించాలి.

వెల్‌నెస్ రికార్డులు: విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులను అత్యంత గోప్యంగా నిర్వహించాలి.

**ఎన్‌సీఆర్బీ డేటా ఆధారంగా..**

ఈ మార్గదర్శకాలు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) 2022 డేటా ఆధారంగా జారీ చేయబడ్డాయి. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన 1,70,924 ఆత్మహత్యలలో 13,044 విద్యార్థులవి. అంటే ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు ఉన్నారని ఎన్సీఆర్బీ నివేదించింది. 2001లో ఈ సంఖ్య 5,425గా ఉండగా, 2022లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలలో విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గణాంకాలు విద్యా సంస్థల్లో ఉన్న సిస్టమాటిక్ లోపాలను స్పష్టంగా సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది.

**ఆంధ్రప్రదేశ్ కేసు నేపథ్యం**

ఈ చారిత్రాత్మక తీర్పు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 'నీట్'కు సిద్ధమవుతున్న 17 ఏళ్ల విద్యార్థిని 2023 జూలై 14న ఆత్మహత్య చేసుకున్న కేసు సందర్భంగా వెలువడింది. ఆమె తండ్రి సీబీఐ దర్యాప్తు కోరగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2024 ఫిబ్రవరి 14న ఆ దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన తండ్రి ఫిర్యాదుతో కోర్టు ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది.

సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 , 141 ప్రకారం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు తగిన చట్టం రూపొందించే వరకు ఇవి చట్టంగా అమలులో ఉంటాయి. ఈ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ రవీంద్ర ఎస్ భట్ నేతృత్వంలోని విద్యార్థుల మానసిక ఆరోగ్య జాతీయ టాస్క్ ఫోర్స్ పనిని మరింత బలపరుస్తాయని కోర్టు తెలిపింది.

# రహదారులు.. రక్తసిక్తం

హైదరాబాద్, ,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణలో శనివారంవేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లోన లుగురు మరణించారు. ఇందులో ఇద్దరు పోలీసు శాఖకు చెందిన డీఎస్సీలు ఉండడం విశేషం. కాగా, జిల్లా అడిషన ల్ ఎస్పీతో సహా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపురం దగ్గర జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డీఎస్పీలు మృతి చెందారు. విజయవాడ వైపు వెళ్తున్న లారీని కారు ఢీకొట్టడంతో ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీలు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. పోలీసు అధికారులు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి ముందున్న డివైడర్ ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న లారీని బలంగా గుద్దుకుంది. వాహనం ఏపీ నుంచి హైదరాబాద్కు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మృతులను ఏపీ డీఎస్పీలు అయిన శాంతారావు, మేక చక్రధర్ గుర్తించారు. వీరిద్దరూ ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్లో డ్యూటీ డ్యూ చేస్తున్నారు. కాగా, ప్రమాదంలో మరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్కు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ నర్సింగరావు పరిస్థితి విషమంగా ఉంది. వారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

**డీఎస్సీల మృతిపై నారా లోకేష్ దిగ్భ్రాంతి..**

డీఎస్పీల మృతిపై మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతికి గుర య్యారు. విధుల్లో భాగంగా విజయవాడ నుంచి హైదరా బాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఏపీ హోంమంత్రి అనిత మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.. వారికి అండగా ఉంటామని ప్రకటించారు.

**తండ్రి, కుమార్తెను బలితీసుకున్న ట్యాంకర్..**



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కుమార్తె మృతి చెందారు. పట్టణానికి చెందిన మచ్చేందర్ (48), కూతురు మైత్రి (20) వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో చదువు తోంది. అయితే.. వర్షం పడుతుండటంతో కూతురుని బస్టాప్ వద్ద దింపేందుకు బైక్ పై వెళ్తున్నాడు. ఈ క్రమంలోనే రోడ్డు క్రాస్ చేస్తుండగా వారి బైక్ను ఓ ట్యాంకర్ అతివేగంతో ఢీకొట్టింది. ఈ ఘటనలో మచ్చేందర్, మైత్రికి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్యాంకర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**సీఎం చంద్రబాబు సంతాపం ..**

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం బైతాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటె లిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ లో పని చేస్తున్న ఇద్దరు డీఎస్పీలు చక్రధరరావు, శాంతారావు మర ణించడం దురదృష్టకరం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తు న్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిం చాలని ఆదేశాలు జారీ చేశారు.

# పురుషులకూ గర్భనిరోధక మాత్రలు

అమరావతి,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** పురుషులకు గర్భనిరోధకంలో నవ శకానికి నాంది పలికే విధంగా ప్రయోగాత్మక గర్భనిరోధక మాత్ర వైసీటీ-529 మొదటి మానవ సురక్షిత పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించింది. ఈ సంచలన మాత్ర హార్మోన్లపై ఎలాంటి ప్రభావం చూపకుండానే స్పెర్మ్ ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేస్తుంది. ఇది జంటలు గర్భనిరోధక బాధ్యతను సమానంగా పంచుకునే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుంది.

**YCT-529 ఎలా పనిచేస్తుంది?**

యువర్‌చాయిస్ థెరప్యూటిక్స్ అభివృద్ధి చేసిన వైసీటీ-529, సంప్రదాయ హార్మోనల్ గర్భనిరోధక మాత్రలకు పూర్తిగా భిన్నమైనది. ఇది పురుషుల టెస్టోస్టెరాన్ స్థాయిలను ఏ మాత్రం మార్చకుండానే స్పెర్మ్ ఉత్పత్తిని తాత్కాలికంగా ఆపేస్తుంది. ఈ మాత్ర రెటినాయిక్ యాసిడ్ రిసెప్టర్ ఆల్ఫా (ఆర్‌ఏఆర్-ఆల్ఫా) అనే ప్రోటీన్‌ను నిరోధించడం ద్వారా పనిచేస్తుంది. ఈ ప్రోటీన్ స్పెర్మ్ ఉత్పత్తి ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రారంభ అధ్యయనాల ప్రకారం ఔషధం తీసుకోవడం ఆపిన తర్వాత పురుషులు తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా తిరిగి పొందుతారు. ఇది పురుషుల గర్భనిరోధకంలో ఒక విప్లవాత్మక మార్పు.

**99 శాతం ప్రభావం.. దుష్ప్రభావాలు నిల్**

ఎలుకలపై పరీక్షలు: ఎలుకలపై జరిపిన పరీక్షల్లో, వైసీటీ-529 కేవలం నాలుగు వారాల్లోనే స్పెర్మ్ ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, 99 శాతం గర్భాలను నిరోధించడంలో విజయవంతమైంది. ఔషధం తీసుకున్న ఎలుకలు ఆడ ఎలుకలతో సంపర్కంలో ఉన్నప్పుడు గర్భం దాదాపు పూర్తిగా నివారించబడింది.

ప్రైమేట్‌లపై పరీక్షలు: నాన్-హ్యూమన్ ప్రైమేట్‌లపై జరిపిన పరీక్షల్లో, ఔషధం వాడకం ప్రారంభించిన రెండు వారాల్లోనే స్పెర్మ్ సంఖ్య తగ్గింది.

సంతానోత్పత్తి పునరుద్ధరణ: ఎలుకలు ఆరు వారాల్లో, ప్రైమేట్‌లు 10-15 వారాల్లో ఔషధం ఆపిన తర్వాత తమ సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా తిరిగి పొందాయి. ఈ ప్రీక్లినికల్ పరీక్షల్లో ఎలాంటి దుష్ప్రభావాలు కూడా కనిపించలేదు.

**మొదటి మానవ పరీక్ష (ఫేజ్ 1ఎ) ఫలితాలు**

మొదటి దశ (ఫేజ్ 1ఎ) క్లినికల్ ట్రయల్‌లో 16 మంది ఆరోగ్యవంతమైన పురుషులు (32-59 సంవత్సరాల వయస్సు) పాల్గొన్నారు. వీరంతా గతంలో వాసెక్టమీ (స్పెర్మ్‌ను రవాణా చేసే నాళాలను కత్తిరించే శస్త్రచికిత్స) చేయించుకున్నవారు. ఔషధం శాశ్వతంగా సంతానోత్పత్తిని ప్రభావితం చేసే అవకాశాన్ని తొలగించడానికి ఈ జాగ్రత్త తీసుకున్నారు.పరీక్షలో పాల్గొన్నవారు 10, 30, 90, లేదా 180 మిల్లీ గ్రామ్‌ల డోస్‌లలో వైసీటీ-529 లేదా ప్లాసిబో (నకిలీ ఔషధం) తీసుకున్నారు. కొంతమంది ఉపవాసం తర్వాత, మరికొంతమంది అధిక కొవ్వు, అధిక కేలరీల ఆహారం తీసుకున్న తర్వాత 30 మిల్లీగ్రాముల డోస్ తీసుకున్నారు. ఫలితంగా, ఔషధం శరీరంలో వేగంగా గ్రహించబడి, రెండు నుంచి మూడు రోజుల్లో దాని స్థాయిలు సగానికి తగ్గాయి. ఇది రోజుకు ఒకసారి తీసుకోవడానికి అనుకూలమైన ఫలితం. మరీ ముఖ్యంగా హృదయ స్పందన రేటు, హార్మోన్ స్థాయిలు, వాపు, లైంగిక ఆసక్తి, లేదా మానసిక స్థితిపై ఎలాంటి ప్రతికూల ప్రభావాలు కనిపించలేదు.

**హార్మోనల్ గర్భనిరోధకాలతో పోలిస్తే మెరుగైన ఎంపిక**

సంప్రదాయ హార్మోనల్ గర్భనిరోధకాలు మానసిక స్థితిలో మార్పులు, లైంగిక ఆసక్తి తగ్గడం, బరువు పెరగడం, లేదా మొటిమలు వంటి దుష్ప్రభావాలను కలిగిస్తాయి. వైసీటీ-529 మాత్రం హార్మోన్లపై ప్రభావం చూపకపోవడం వల్ల ఈ సమస్యలను సమర్థవంతంగా నివారిస్తుంది. ఇది పురుషులకు గర్భనిరోధకంలో ఆకర్షణీయమైన, సురక్షితమైన ఎంపికగా మారుతుంది.

**తదుపరి దశలు.. సామాజిక ప్రభావం**

ఈ మొదటి ట్రయల్ సురక్షిత ఫలితాలు ఇవ్వడంతో ప్రస్తుతం 28 రోజులు, 90 రోజుల పాటు వైసీటీ-529ను తీసుకునే 50 మంది పురుషులతో రెండవ దశ (ఫేజ్ 1బీ/2ఏ) ట్రయల్ కొనసాగుతోంది. ఈ ట్రయల్ స్పెర్మ్ సంఖ్యపై ప్రభావాన్ని, దీర్ఘకాలిక సురక్షితతను అంచనా వేస్తుంది. ఔషధం పూర్తి సమర్థతను నిర్ధారించడానికి మరిన్ని విస్తృత అధ్యయనాలు అవసరం, కానీ ప్రస్తుత ప్రారంభ ఫలితాలు అత్యంత ఆశాజనకంగా ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా దాదాపు సగం గర్భాలు అనుకోకుండా సంభవిస్తున్నాయని, పురుషులకు ప్రస్తుతం కండోమ్‌లు లేదా వాసెక్టమీ మాత్రమే ఎంపికలుగా ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. వైసీటీ-529 వంటి హార్మోన్-రహిత, తిరగబడే గర్భనిరోధకం జంటలకు గర్భనిరోధక బాధ్యతను సమానంగా పంచుకునే అవకాశాన్ని అందిస్తూ, మహిళలపై ఉన్న గర్భనిరోధక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

(మొదటి పేజి తరువాయి)

ఆయన వెంట కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుకు టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్,




మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ

## 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే




ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు.ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

# ఏపీకి పెట్టుబడుల రాబట్టడమే ప్రధాన లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా, దార్శనిక దేశంగా సింగపూర్ వర్ధిల్లుతోంది. లోతైన సహకారం దిశగా విలువైన అవకాశాలను అందిస్తుంది. మా విశ్వసనీయ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, అంతర్జాతీయ వేదికపై బ్రాండ్ ఏపీని ప్రోత్సహించడానికి, నూతన ప్రగతిశీల విధానాలను చాటిచెప్పడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నాం. అంతేకాదు, సమ్మిళిత వృద్ధి దిశగా శాశ్వత సహకారాలను నెలకొల్పేందుకు ఇదొక అవకాశం" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.కాగా, సింగపూర్ పర్యటనకు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, ఉన్నతాధికారులు కూడా వెళుతున్నారు.

# ఆందోళనకరంగా ఏపి ఆర్థిక పరిస్థితి

## కాగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్ట్

అమరావతి,**జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాయాలు లేకపోగా, శరవేగంగా అప్పులు పెరగటంపై జగన్ ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా కాగ్ నివేదికను తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం మరింత అప్పుల్లో కూరుకుపోయింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే రాష్ట్రంపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది.. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలోనే స్పష్టం చేసింది.. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు.. రాష్ట్ర విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక, దీనికి తోడు రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది.. పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి.. కొన్ని శాఖల్లోనైతే అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు-కనిపించింది.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏ౼ు ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి.. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14శాతం మాత్రమే పెరిగింది.. అప్పులు మాత్రం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఏకంగా 15.61శాం వేగంతో పెరిగాయని వైఎస్ జగన్ తెలిపారు.

# సిద్ధాంతాల స్థానంలో 'స్విగ్గీ పాలిటిక్స్'

(మొదటి పేజి తరువాయి)

. కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి లేకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదని తెలిపారు. లోక్‌సభలో చర్చ లేకుండానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందడం వెనుక ఆయన కృషి ఉందంటూ స్వయంగా సోనియాగాంధీ తనతో ఒక సందర్భంగా చెప్పారని రేవంత్ గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాలంటూ ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే కొత్త రాష్ట్రం వచ్చేది కాదన్నారు.కాంగ్రెస్‌ను వీడినా, తిరిగి కాంగ్రెస్‌లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప, పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ప్రతిపక్షాల సహేతుకమైన సూచనలను అధికార పక్షం పరిగణనలోకి తీసుకోవడంతో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందంటూ జైపాల్‌రెడ్డి చెప్పేవారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవర్నీ సస్పెండ్ చేయలేదని తెలిపారు. దేశ రాజకీయాల్లో జైపాల్‌రెడ్డి ఒక నిలువెత్తు శిఖరమని చెప్పారు. పీవీ, జైపాల్ రెడ్డి వంటి మహనీయుల స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థి నాయకుడిగా, నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, ఐదు సార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా వివిధ హోదాల్లో జైపాల్‌రెడ్డి పనిచేశారని గుర్తు చేశారు. 1969లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని తెలిపారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ప్రాధాన్యతను గుర్తించి ఒక చట్టాన్ని తీసుకొచ్చారని చెప్పారు. పార్లమెంట్‌లో రాణించిన ఎంతో మంది గొప్ప మేధావులతో ఆయనకు ఏనాడూ వ్యక్తిగత వైరం లేదని స్పష్టం చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన నేత జైపాల్‌రెడ్డి అని కొనియాడారు. చివరి శ్వాస వరకు ప్రజాసమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై ఆయన ఎక్కువగా ఆలోచించేవారని గుర్తు చేశారు.

# వారి లెక్కలు తేలుస్తాం

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు.

రిపబ్లిక్



# ఇల్లాలి చదువు... ఇంటికి వెలుగు : అబ్దుల్ కుదుస్

## ఫౌజియా కరీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, బ్యాగ్స్ పంపిణీ.






**వెలుగోడు జూలై 26 రిపబ్లిక్ న్యూస్**
ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని ఫౌజియా కరీం ఫౌండేషన్ సహాయ కార్యదర్శి ముల్లా అబ్దుల్ కుద్దూస్ అన్నారు. శనివారం నాడు వెలుగోడు పట్టణం జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు కాలేజ్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం ఫోజియా కరీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో , కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కళాశాల కరస్పాండెంట్ రాయసం రత్న స్వామి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కుదుస్ మాట్లాడుతూ 2011 సంవత్సరం నుండి ఆత్మకూరు, వెలుగోడు ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు కాలేజ్ బ్యాగ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ తండ్రి ఫోజియా కరీం ఫౌండేషన్ చైర్మన్, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ అబ్దుల్ కరీం వెలుగోడు మరియు ఆత్మకూరు జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ఏర్పాటుకు కృషిచేసి ఉర్దూ మీడియం తీసుకురావడం జరిగింది అన్నారు. వెలుగోడు జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ఏర్పాటు చేయుటకు కరస్పాండెంట్ రాయసం రత్నస్వామి అన్ని విధాలుగా సహకరించారన్నారు. ఆయనకు ఉర్దూ మీడియం విద్యార్థులు వారి తల్లిదండ్రులు వెలుగోడు గ్రామ మైనారిటీలు రుణపడి ఉన్నారన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం విద్యార్థులకు స్కాలర్షిప్ల, అధ్యాపకులకు గౌరవ వేతనం, కళాశాలల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం ప్రతి సంవత్సరం సుమారు 12 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆత్మకూరు ఉర్దూ జూనియర్ కళాశాలలోని 50 మంది విద్యార్థుల కు, వెలుగోడు పట్టణ జూనియర్ కళాశాల లోని 85 మంది విద్యార్థులకు నేడు నోట్ బుక్స్ మరియు కాలేజీ బ్యాగ్స్ అందిస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అలీం మాట్లాడుతూ అబ్దుల్ కరీం పౌజియా కరీంఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ, మెడికల్ క్యాంపులు, వరద బాధితులకు సహాయం చేపట్టడం జరుగుతుందన్నారు . విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల కు చేరుకోవాలి అన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగులను అందించారు. ఈ కార్యక్రమంలో జె.మాలిక్ అహ్మద్, మొహమ్మద్ ఇక్బాల్, బి నసురుల్లాఖాన్, జహీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యా సంస్థలు, ఆర్టీసీ బస్టాండ్లు, తదితర ప్రదేశాలలో శక్తి బృందాల విస్తృత అవగాహన కార్యక్రమాలు.







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 26)**
విద్యార్థులకు గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై చైతన్యం తెస్తున్న శక్తి టీమ్స్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మరియు శక్తీ బృందాల సిబ్బంది శనివారం పలు పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శక్తి యాప్ , శక్తి వాట్సాప్ 7993485111, గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, డయల్ 100/112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. గుడ్ టచ్ %డ% బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మరియు మహిళలపై జరిగే నేరాలపై మరియు చట్టాలపై, సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, బంగారు భవిష్యత్తు కోసం ఏవిధంగా ప్రవర్తించాలనే అంశాల గురించి వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఎపీకే ఫైల్స్, ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటిపి మోసాలు, బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, వాట్సప్ ఫేక్ లింకులు, ఫేక్ లోన్ యాప్స్, కేవైసీ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఈ చలానా పేరుతో మోసాలు గురించి వివరించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారుకళాశాలల్లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యను, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. క్రమశిక్షణతో చదివితే మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.
రోడ్డు భద్రత విషయాల్లో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని చెప్పారు. తల్లిదండ్రులు మరియు బంధువులు ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వెళ్లాలని చెప్పాలన్నారు. పాఠశాలలు మరియు కళాశాలల పరిసరాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్టు కూడా తెలియజేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 /112 కి కాల్ చేయడం ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు.

# నాటు సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్,








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 26)**
ఈరోజు నవోదయము 2.0 నాటుసారా నిర్మూలన కార్యక్రమం తో పాటు కేర్ మద్యపానం వ్యసన విముక్తి కలిగించే కార్యక్రమం కల్లూరు మండల పరిధిలో ఓబులా పురం తండా లో నిర్వహించడమైనది కేర్ కమిటీ కార్యక్రమం లో భాగంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్,ఎస్సై నవీన్ బాబు, సర్పంచ్ శ్రీమతి షేక్ సాహెరాభి మరియు వీఆర్వో శ్రీమతి షేక్ మున్నీసా మరియు సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యసన విముక్తి గురించి ప్రసంగించడమైనది.
నాటుసారా మరియు బాధ్యతారహితంగా మద్యం సేవించే వ్యసనం వల్ల వచ్చు ఆరోగ్య సమస్యలు, ఇతర అనర్థాల గురించి చక్కగా వివరించడం జరిగింది. ఈవ్యసన విముక్తికై ఒక కార్యక్రమం పూర్తిగా నిర్వహించడం జరుగింది. తదుపరి నాటుసారా తయారీ మానివేసిన వారికి వివిధ రంగాలలో శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను పొందేటట్లు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందు జాబితాను తయారు చేయుటకు ఒక ప్రత్యేక బృందమును ఏర్పాటు చేయడమైనది. వారికి తమ పేర్లు ఇచ్చిన ఎడల వారు ఏ ఏ రంగాలలో నైపుణ్యం ప్రదర్శించగలరో అటువంటి వారికి శిక్షణను ఇప్పించి తదుపరి ఉపాధి పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది. కావున ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకుని నాటు సారా తయారు చేయడం పూర్తిగా మానివేసి సారా వ్యసనం బారిన పడకుండా ఉండాలని మరియు మద్యంను ను అతిగా సేవించడం వంటివన్నీ కూడా అనారోగ్య అనాలోచిత చర్యలని తెలియ చేయడమైనది. అనంతరం ఓబులాపురం తండా గ్రామ ప్రజల ను ఉద్దేశించి నాటు సారా రహిత గ్రామంగా తీర్మానం చేయడమైనది. గ్రామస్తులు అందరూ సమిష్టిగా నాటు సారాను పూర్తిగా లేకుండా కృషి చేస్తామని సభాముఖంగా తెలియజేయడం జరిగినది

# గిరిజన విద్యార్థులకు సిఐ, ఎస్ఐల చేయూత




గిరిజన విద్యార్థులతో సీఐ శ్రీనివాసరెడ్డి ఎస్సై జగన్మోహన్

**బండి ఆత్మకూరు జులై 26 (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలం, నారపురెడ్డి కుంట గిరిజన గూడెంలోనీ పాఠశాలను నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై జగన్మోహన్ లు సందర్శించారు. శనివారం వారు గిరిజన గూడెంలోనీ విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు. రానున్న చలికాలంలో దృష్టిలో ఉంచుకొని వారు విద్యార్థులకు ఉల్లెన్ దుప్పట్లు పంపిణీ చేశారు. వాటితో పాటు పలకలు ఇతర విద్య సామాగ్రి, తినుబండారాలు అందించి వారికి చేయుతనందిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. క్రమం తప్పకుండా ప్రతి రోజు బడికి వెళ్ళాలని పిల్లలకి సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నీటి సంఘం ప్రసిడెంట్ పాల శంకర్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా

## సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలి....
## మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్. మహేంద్ర...

**మదనపల్లి( రిపబ్లిక్ న్యూస్) జిల్లా 26**
మదనపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ఈరోజు మదనపల్లి సబ్ డివిజనల్ కార్యాలయ ఆవరణంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ గారు శ్రీ వి విద్యాసాగర్ నాయుడు గారు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచామని ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారికి చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన విషయాలు తమ దృష్టికి వస్తే వాటిపై తగు రీతిలో చర్యలు తీసుకుంటామని జీవితంలో తెలుసు తెలియకో జరిగిన పొరపాట్ల వల్ల కేసులు నమోదయి రౌడీ షీటర్లుగా పోలీసు రికార్డుల్లో నమోదు అయ్యారని సమాజంలో సత్ప్రవర్తనతో మెలిగినప్పుడే మీ కుటుంబాలకు కూడా విలువ ఉంటుందని ఈ సందర్భంగా డిఎస్పీ గారు సూచించారు. ఈ సందర్భంగా



ప్రతి ఒక్కరి షీట్లను తనిఖీ చేసి వారి కేసులను పరిశీలించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో సత్ప్రవర్తన రాని పక్షంలోచట్ట పరిధిలో జరిగే కఠిన చర్యల గురించి వారికి హెచ్చరించినారు
ఈ సందర్భంగా మదనపల్లి సబ్ డివిజన్ సిఐలు ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# మ్యుటేషన్ విధానాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి

## -నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్





**కర్నూ లు ప్రతినిధి జూలై26 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆటో మ్యుటేషన్ (యజమాని పేరు ఆన్లైన్లోనే మారడం) విధానాన్ని సచివాలయాల అడ్మిన్లు జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మ్యుటేషన్ విధానంపై అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడారు. .. మున్సిపల్ సేవల్లో పారదర్శకత పెంచేందుకు వీలుగా ఆగస్టు 1 నుండి ఆటో మ్యుటేషన్ ప్రక్రియను సరికొత్త విధానంలో అమలుల్లోకి తీసుకొస్తుందన్నారు. ఇందులో 4 రకాలుగా మ్యుటేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇళ్ళులు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకున్న వెంటనే ఆన్లైన్ విధానంలో ఆటో మ్యుటేషన్ (ఆన్‌లైన్‌లో పేరుతో ఆస్తి బదలాయింపు) జరుగుతోందని, అదేవిధంగా ఆస్తి పన్ను విధింపునకు అడ్మిన్‌ల లాగిన్‌లకు దరఖాస్తులు వస్తాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# జూటూరు గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ.

**పాములపాడు జూలై 26 రిపబ్లిక్ న్యూస్:**-పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామ పంచాయతీ రైతుభరోసా కేంద్రంలో మండల అగ్రికల్చర్ అధికారి- ఎన్.వి.మహేశ్వర్ రెడ్డి తో, కలిసి గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయిని.సావిత్రమ్మ, ఏవో- ఎన్.వి.మహేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ యూరియా కొరతతో గత 10,15 రోజులుగా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా లారీ లోడ్ ను తెప్పించి, పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా రైతుల అవసరం మేరకు యూరియా అందుబాటులో పెట్టి, కొరత లేకుండా చూడడం మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నాయిని.మద్దిలేటి, నాయిని.ఉపేంద్ర, పూసల కృష్ణ, నాయిని.మధు, తిరుపతయ్య, రైతు భరోసా కేంద్రం సిబ్బంది షబ్బీర్, మధు నాయక్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొనడం జరిగింది.







# ఆటంకం లేకుండా తాగునీటి సరఫరా

## -నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు ప్రతినిధి జూలై26-(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలోని సంతోష్ నగర్ వద్ద పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీటి సరఫరాకు ఏర్పడిన ఆటంకాలను త్వరితగతిన అధిగమించి, సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు అధికారులు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంజనీరింగ్ విభాగ అధికారులు, అమెనిటీస్ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శుక్రవారం నుండి తాగునీటి సరఫరా ప్రారంభమవ్వగా, మూడు రోజులపాటు నీళ్ళు లేకపోవడం వల్ల దూర ప్రాంతాలకు నీళ్ళు వెళ్ళేందుకు సమయం పడుతుందన్నారు. ఫిర్యాదు చేసిన సుమారు 60 ప్రాంతాల ప్రజలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల నీళ్ళను అందిస్తున్నామని, ఆదివారం రాత్రిలోపు నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరా చక్కబడుతుందన్నారు. పరిస్థితి అదుపులో వచ్చేంతవరకు అధికారుల పర్యవేక్షణ నిరంతరాయంగా ఉండాలని కమిషనర్ ఆదేశించారు.

# మైనర్లు వాహనంతో పట్టుబడితే చర్యలు.




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 26)**
మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే వాహనం ఇచ్చిన వారికి, తల్లిదండ్రులపై చర్యలుంటాయని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు . కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ నగరంలో లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్లపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాజ్ విహార్ సెంటర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు.లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న మైనర్ల ను పట్టుకున్నట్టు తెలిపారు. 15 మంది మైనర్ వాహనాలను కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించిన ట్టు తెలిపారు. మైనర్లు పట్టుబడితే తక్షణమే కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తామని, మార్పు రాకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం లైసెన్స్ లే కుండా బండి నడపబోమని మైనర్లచేత ప్రతిజ్ఞ చే యించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనల వీడియో షోలు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు మైనర్లకు చూపించారు.మొదటిసారిగా కౌన్సిలింగ్ చేసి ,రెండవసారి పట్టు బడితే జరిమానాలు విధించనున్నామని ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ తెలిపారు.

# తెగిపోయిన బెల్కటూర్ వాగు తాత్కాలిక రోడ్డు..

## నిలిచిన రాకపోకలు. పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ




**తాండూరు జూలై 26 (రిపబ్లిక్ న్యూస్):**
తాండూరు మండలం బెల్కటూరు గ్రామ సమీపంలోగల బెల్కటూర్ వాగు బై రోడ్డు మళ్లీ వరద నీటికి తెగిపోయింది. తాత్కాలికంగా నిర్మించిన మట్టి బై రోడ్డు మళ్ళీ తెగిపోవడం తో వాహనాల రాకపోకలకుఇబ్బంది ఏర్పడింది. దీంతో కరణ్ కోట్, చంద్రవంచ, బెల్కటూర్, చిట్టి ఘనాపూర్, ఓగిపూర్ గ్రామాలతో పాటు సిమెంట్ ఫ్యాక్టరీలకు వెళ్లే వాహనాలకు దారి లేకుండా అయ్యింది భారీగా కురిసిన వర్షానికి బెల్కటూర్ వాగులోకి భారీగా వరద ఉధృతి పెరగడంతో తాత్కాలిక మట్టి రోడ్డు రెండు సార్లు తాత్కాలిక పనులు చేశారు. కానీ మూడు రోజుల వ్యవధిలో తాత్కాలిక బ్రిడ్జి మళ్లీ తెగిపోవడం జరింగింది. దీంతో రాకపోకలు నిలిచిపోవడంతో మళ్లీ వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. వెంటనే వాహనాలు రాకపోకలు జరిగే విధంగా ప్రతిష్టంగా తాత్కాలిక పనులను చేపట్టాలని ఆదేశించారు.

## భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కార్యక్రమంలో హైదరాబాదులో పాల్గొన్న ఖేడ్ బిఆర్ఎస్వి నాయకులు






**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై27రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం చెందిన బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి గారి సూచన మేరకు %దీ=ూఎ% రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహారెడ్డి శ్రేయారెడ్డి తో కలిసి హైదరాబాదులోని ఉప్పల్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అలాగే మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో జరిగిన భారీ సంఖ్యలో నారాయణఖేడ్ నుండి %దీ=ూఎ% విద్యార్థి విభాగం నాయకులు కదిలి వెళ్లారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్ట్ ఢిల్లీ వేదికగా హై లెవెల్ కమిటీ ఒప్పుకుంటూ సీఎం రేవంత్ పెట్టిన సంతకం తెలంగాణ రైతుల పాలిట మరణ శాసనం కానున్నదని తెలిపారు. ఇప్పుడు గనక మనం విద్యార్థులం మేల్కోకపోతే తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందని.కండ్ల ముందు సాధించిన తెలంగాణ రాష్ట్రం 10 సంవత్సరాలు కంటికి రెప్పల కాపాడిన కేసీఆర్ గరు. మీ కాంగ్రెస్ దద్దమ్మ ముఖ్యమంత్రి గారు మన హక్కులను నీళ్లు,నిధులు, నియామకాలను, టిడిపి నాయకుల కాళ్ళ కింద పెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు రేవంత్ ల చీకటి ఒప్పందాలను చరణ గీతం పాడుదాం అని హెచ్చరించారు.కనకచర్లకు పచ్చ జెండా ఊపి బిజెపి కాంగ్రెస్ నాయకులు బాగోతం బయటపెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాలూకాబిఆర్ఎస్వి అధ్యక్షుడు అంజా గౌడ్,ఎంబియర్ తాలూకా అధ్యక్షుడు కిరణ్ రావు, టిఆర్ఎస్వి నాయకులు ప్రశాంత్ సాగర్,ప్రమోద్ గౌడ్,శంకర్ నాయక్,బ్రహ్మం గౌడ్,నర్సాగౌడ్, నాందేవ్, జ్ఞానేశ్వర్ కురుమ,మల్లేష్ బాలరాజు. తదితరులు పాల్గొన్నారు...

## డాబా హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై27రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం నమ్లిమెట్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ పటేల్ గారు నూతనంగా ఏర్పాటు చేసిన డాబా హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీ రాజు రాథోడ్ నాయకులు రామకృష్ణ, నారాయణ, హనుమంతు, బంగారు రాజు, మారుతి, దస్తగిరి తదితరులు ఉన్నారు.

## కూకట్ పల్లి లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్, బలయ్ కార్యక్రమం పాల్గొన్నా మందకృష్ణ మాదిగ, కేంద్రమంత్రి, ఎంపి కిషన్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై27రిపబ్లిక్ న్యూస్**
సామాజిక ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ గారి పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి లో శనివారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్, బలయ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ గారు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లకు పైగా ప్రజాక్షేత్రంలో మందకృష్ణ మాదిగ గారు చేసిన అలుపెరుగని పోరాటం గురించి ప్రస్తావించారు. మాదిగల న్యాయబద్ధమైన డిమాండ్ గుర్తించి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఎస్సీ వర్గీకరణ సమస్యకు పరిష్కారం చూపారు అని అన్నారు . ఎస్సీ వర్గీకరణకు మోదీ ప్రభుత్వం అండగా ఉండడంతో పాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడేందుకు జనగణ తో పాటు కులగన చేపట్టాలని నిర్ణయించింది. మందకృష్ణ మాదిగ గారి కి పూలమాలతో ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళాకారులు, మాదిగ సోదరులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇలా అయితే స్కూల్ కి వెళ్ళేది ఎలా ?



**మోరాయించిన మోడల్ స్కూల్ బస్సు**
**విద్యార్థులకు తప్పని అవస్థలు**
**ఈర్నపాడు నుంచి సింగవరం వరకు**
**కాలినడకన వెళ్లిన విద్యార్థులు**

**బండి ఆత్మకూరు, జులై 26, (రిపబ్లిక్ న్యూస్):-** స్కూలుకు బయలుదేరిన విద్యార్థి బస్సు గమ్యస్థానం చేరుకోక ముందే రహదారి మధ్యలోనే ఆగిపోతున్న విద్యార్థి బస్సులతో మేము స్కూలుకు వెళ్ళేది ఎలా? అని మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. శనివారం మోడల్ స్కూల్ విద్యార్థి బస్సు మోరాయించడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. కడమల కాల్వ, ఈర్నపాడు గ్రామాల్లోనీ మోడల్ స్కూల్ విద్యార్థులను ఎక్కించుకున్న తర్వాత విద్యార్థి బస్సు స్కూలుకు బయలుదేరింది. అయితే మార్గమధ్యలో ఈర్నపాడు గ్రామంలో ఒక్కసారిగా బస్సు ముందుకు కదలకుండా ఆగిపోయింది. ఆ తర్వాత ఒకవైపు స్కూలుకు సమయం మించి పోతుండడం.. మరోవైపు బస్సు ముందుకు కదలకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందారు. ఎట్టకేలకు బస్సు రిపేరి చేసిన తర్వాత ఇక్కడ నుంచి బయలుదేరింది. కానీ బయలుదేరిన కొద్దిసేపటికే మళ్లీ ఈర్నపాడు సమీపంలోని బ్రిడ్జి వద్ద నడిరోడ్డుపై ఆగిపోయింది. ఎటువైపు కదలకుండా రహదారి మధ్యలోనే బస్సు ఆగిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో అక్కడి నుంచి విద్యార్థులు బస్సు దిగి రోడ్డు వెంట సింగవరం గ్రామం వరకు పరుగులు పెట్టాల్సి వచ్చింది. కాగా అప్పటికే ఈర్నపాడులో బస్సు



మోరాయించడం వల్ల విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. అయినప్పటికీ మళ్లీ ఇలా మధ్యలోనే ఆగిపోవడంతో అవస్థలు పడాల్సి వచ్చిందని విద్యార్థులు తెలిపారు. అయితే ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు సైతం బురదమయంగా మారడం... అందులోనూ సింగవరం రహదారి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వాహన రాకపోకల కూడా తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ఇలాంటి రహదారిలో విద్యార్థులు బ్యాగు సంకకు వేసుకొని పరుగులు పెట్టాల్సి రావడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందారు.అయితే విద్యార్థుల కోసం సింగవరంలో ఏర్పాటుచేసిన అదనపు బస్సు అక్కడే ఉండటంతో పరుగులు తీయాల్సిన పరిస్థితి వచ్చిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో విద్యార్థుల అవస్థలు గమనించిన స్థానికులు పాలకుల తీరును విమర్శిస్తున్నారు. కాలం చెల్లిన బస్సులు విద్యార్థి బస్సుగా కేటాయించడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం ఇలాంటి సంఘటనలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే మంచి బస్సులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## శ్రావణ శనివారాలలో గెవితిమ్మరాయ స్వామివారికి ప్రత్యేక పూజలు

### స్వామివారి సేవలో పాల్గొన్న వందల మంది భక్తులు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జులై 26**
రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ దిన్నిపల్లె గ్రామ సమీపంలో ఉన్న మోరుకొండలో వెలసిన గివితిమ్మరాయ స్వామి వారికి ప్రతి ఏటా శ్రావణమాస శనివారాల నెలలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. నాలుగు వారాలపాటు శనివారం రోజున స్వామివారికి ప్రత్యేకించి పూజా కార్యక్రమాలు, అర్చనలు, అభిషేకాలు చేస్తారు.కాబట్టి ఈ నెలలో వచ్చే శనివారాలలో శ్రవణానక్షత్రం రోజులలో శ్రీవేకంటేశ్వరుని ఆరాధిస్తే అనంత ఫలాలు వస్తాయని,దీనికోసం పూర్వం నుంచి శ్రావణ శనివారాల వ్రతం,పూజ, ఉపవాసం తదితర ఆచారాలు సాంప్రదాయాలు ఏర్పడ్డాయి.ఈ మాసం లో వచ్చే శనివారాలలో ఇంటి ఇలవేల్పుని పూజించడం సర్వశుభాలను చేకూరుస్తుందని ఆనాటి నుండి నేటి వరకు పెద్దల నమ్మకం.ఈ మాసంలో వచ్చే అన్ని శనివారాలు చేయడానికి కుదరకపోయినా,కనీస ఒక్క శనివారమైన పూజా విధానాన్ని ఆచరిస్తారు.ముఖ్యంగా కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర



ఆరాధన అత్యంత శక్తివంతమైనదిగా శనివారాలలో స్వామికి పాయసం,రవ్వకేసరి వంటి తీపి పదార్థాలను ప్రసాదంగా సమర్పించడం,పిండి దీపాలతో స్వామిని ఆరాధించడం,ఉపవాసం ఉండటం వంటి ప్రత్యేక పూజల వల్ల విశేష ఫలితాలను పొందుతారని చాలామంది తెలుగు ప్రజలు సంతానం లేని వారు సంతానం కోసం ఏడుకొండల వాడికి మొక్కుకునే ఆచారం ఉంది. తమ కోరిక తీరిన తర్వాత ఆ పిల్లలతో శ్రావణమాసంలో గోవిందా గోవిందా అనుకుంటూ దేవుని దర్శనం చేసుకుంటారు. ప్రతి సంవత్సరం ఈ నెలలో స్వామివారిని



దర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు నుండి భక్తులు చాలా మంది వస్తారు.

## జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై27రిపబ్లిక్ న్యూస్లి**
నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఆప్తులు ఇరిగిషన్ %AE% నాగరాణి - అమర్ గారి కూతురి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గోని చిన్నారి కీ ఆశీర్వదిస్తూ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు . పండరి రెడ్డి మాజీ ఎంపిటిసి.శ్రీకాంత్ రెడ్డి . శంకర్ ముదిరాజ్ .బీ రాజు. కిషన్ రాథోడ్. సర్దార్. నేతలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు బాబు సెట్ కి పలకరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై27రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం గ్రామ ఆప్తుడు సీనియర్ నాయకులు బాబు సెట్ గారికి పలకరించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్న లిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి లి వారితోపాటు మాధవ్ రావ్ పాటిల్ మాజీ ఎంపీపీ.కుర్తె శ్రీనివాస్ రెడ్డి.ప్రకాష్ రావ్ పటేల్.కాలే రాజు యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు.మంచేందర్ .

## కార్గిల్ విజయ దినోత్సవం



**రాయికల్. జూలై 26.( రిపబ్లిక్ న్యూస్)**
భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి, మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ సైన్యాన్నిసుమారు 80 రోజుల విరోచిత పోరాటంతో తరిమికొట్టి1999 జూలై 26న “ఆపరేషన్ విజయ్” విజయవంతంగా పూర్తి చేసిన భారత సైనికులకు వందనాలు తెలుపుతూ కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన 527 మంది వీర సైనికులకు నివాళి అర్పించివారి ధైర్యం, సాహసం, త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది అని వారి త్యాగాలకు యావత్ భారతదేశం పాదాభి వందనాలు చెస్తోంది,అని మాట్లాడడం జరిగింది.ఈ రోజు బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో “కార్గిల్ విజయ్ దీవస్” సందర్భంగా అమరులైన వీర జవాన్లకు కొవ్వతులతో నివాళులు అర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధవేని మహేష్ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ తాజా మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్ పెండెం గణేష్ సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు గిన్నెల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు ఉరుమాండ్ల బ్రమ్మం కముటం ఉదయ్ ఆది పల్లి మహేష్ గౌడ్ తోట రాజేశం ముల్క ఆంజనేయులు కిషన్ మోర్చా అధ్యక్షులు నారాయణరెడ్డి కార్యదర్శులు ఎస్.కె అట్మల్ మ్యకల గణేష్ చేట్టిపల్లి ఓం ప్రకాష్ బీజేవైఎం నాయకులు అందుర్తి రమేష్ పంబాల అజయ్ సంకు రమేష్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో ఎర్రబ్యాడ్జీలు నిరసన

### ఆర్టీసీ నేషనల్ మజార్ యూనిటీ అసోసియేషన్ కుప్పం డిపో




**రిపబ్లిక్ న్యూస్ కుప్పం జూలై 26**
ఎన్ ఎం యు ఏ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విజయవాడ గవర్నర్ పేట్ వన్, పాతబస్టాండ్ స్థలమున లు షాపింగ్ మాల్ ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం అప్పగించడానికి వ్యతిరేకిస్తున్నాం కుప్పం డిపో ఎన్.ఎం యుఏ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి డిపో గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమానికి కడప బోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రహతుల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డిపో గణేష్ డిపో అధ్యక్షులు ఎస్ మునస్వామి డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం జి ప్రసాద్ కుమార్ డిపో కార్యదర్శి ఎం జయపాల్ డిపో సయకర్తకార్యదర్శి జి మునియప్ప గ్యారేజ్ అధ్యక్షులు కే దిలీప్ కుమార్ డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ శంకర్ గ్యారేజీ కార్యదర్శి యు మొగులేశ్వర్ ఈడిగ జైపాల్ గౌడ్ డిపో కార్యదర్శి ఆర్టీసీ ఎన్ఎంయుఏ కుప్పం డిపో అరుణ్ పాల్గొనడం జరిగినది

## పెనుగంచిప్రోలు బూత్ కన్వీనర్లను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు మండలంలోని క్లస్టర్ 6 పరిధిలో సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని 100% డోర్ టు డోర్ విజయ వంతంగా నిర్వహించినబూత్ 171 - మహమ్మద్ ఆజాద్ బూత్ 176 - కంచపోగు రవిబూత్ 151 - కారం వెంకటేష్తదితర బూత్ కో కన్వీనర్లనుజగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి అభినందించారు.ప్రజల సమస్యలను గ్రామస్థాయి లో గుర్తించి, వాటిని ఎమ్మెల్యే కి తెలియజేయడంలో ఈ టీమ్ పాత్ర అపూర్వం. కొన్ని సమస్య లు వెంటనే పరిష్కరించబడ్డాయి కూడా అదనంగా కో కన్వీనర్లకు తిరుపతమ్మ తల్లి ప్రతిమలు అందజేయడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రో లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి చుంచు రమేష్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు నల్లపునేని కొండ, టిడిపి నాయకులు లగడపాటి ప్రవీణ్, మాదినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మినేని జ్వాలా ప్రసాద్ కు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**



శనివారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ నందు నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నూతనముగా నియమితులైన అమ్మినేని జ్వాలా ప్రసాద్ కు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిన ది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అమ్మినేని జ్వాలా ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు కూటమి నేతలు తది తరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం, కాకాని నగర్‌లోని తన కార్యాలయంలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి నియోజకవర్గంలోని 36 మంది లబ్ధిదారులకు 16 లక్షల 30 వేల 815 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తూ కూటమి ప్రభుత్వం అద్వర్షణీయ కార్యక్రమాలను చేపడుతున్నద ని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సౌమ్య పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం





అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని ఆమె వివరించారు. ఈ కార్య క్రమంలో లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వ క ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యం గా పేదల ఆరోగ్య సంరక్షణకోసం కృషి చేస్తున్న కోటమీ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని ఆమె ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవకు మరో అడుగు

## కోయ రాంబ్రహ్మం చౌదరి లక్ష రూపాయల విరాళం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణానికి చెందిన కోయ రాంబ్రహ్మం చౌదరి (చిన్న బాబు) సామాజిక సేవలో తన వంతు కృషి చేస్తూ మరోసారి హృదయవంతమైన చర్యకు పూనుకున్నారు. నందిగామలోని గవర్నమెంట్ డివిఆర్ ఏరియా హాస్పిటల్‌లో షెడ్ల నిర్మాణం కోసం ఆయన శనివారం నాడు ఏపీ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య కోయ రాంబ్రహ్మం చౌదరి ఈ ఉదార సహకారాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రి షెడ్ల నిర్మాణం ద్వారా రోగులకు మెరుగైన సౌకర్యాలు అందు తాయని, ఇటువంటి విరాళాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని ఆమె కొనియాడారు. కోయ



రాంబ్రహ్మం చౌదరి ఈ చర్య స్థానిక సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తుందని, ఇతరులను కూడా సామాజిక సేవలో పాల్గొనేలా ప్రేరేపిస్తుం దని ఆమె అన్నారు. కోయ రాంబ్రహ్మం చౌదరి మాట్లాడు తూ, నందిగామ పట్టణ ప్రజల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఆసుపత్రి సౌకర్యాల ను మెరుగుపరచడం ద్వారా స్థానికులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఈ చిన్న ప్రయత్నం ద్వారా సమాజానికి ఏదో ఒక విధంగా సహాయపడగలిగితే తనకు ఆనందంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం నందిగామ పట్టణంలోసామాజిక సేవకు ఒక కొత్త అధ్యాయాన్ని జోడించింది. కోయ రాంబ్రహ్మం చౌదరి ఈ విరాళం ద్వారా ఆసుపత్రిలో షెడ్ల నిర్మాణం వేగవంతం కానుంది, ఇది రోగులకు మరింత సౌకర్యవంత మైన వాతావరణాన్ని అందించ నుంది. స్థానికులు కూడా ఈ చర్యను స్వాగతిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత పెరగాలని కోరుకుంటు న్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ గవర్నమెంట్ టివిఆర్ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, స్థానిక కూటమినేతలు తది తరులు పాల్గొన్నారు.

# శిశు వికాస ప్రగతి సూచికలపై దృష్టిపెట్టండి

- చిన్నారుల క్షేమంతో పాటు సంక్షేమమూ కీలకం
- మిషన్ వాత్సల్యను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**
స్వర్ణాంధ్ర సాకారం దిశగా చేస్తున్న ప్రయాణంలో శిశు వికాస కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై దృష్టిసారించాలని, ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, శిశు సంక్షేమ కమిటీలతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్యపై సమన్వయ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, జిల్లాలో వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాలు తదితరాల అనుసం ధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. భావి తరాలను మీ చేతిలో పెట్టామని. వారి సమగ్ర అభివృద్ధికి సమష్టి గా కృషిచేయాలని సూచించా రు. ఎత్తుకు తగిన బరువు, పూర్వ ప్రాథమిక విద్య, శారీరక - మానసిక ఆరోగ్యం వంటివాటిపై దృష్టిపెట్టాలని ఇందుకు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కీలక మన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న, అవసరాలుగల చిన్నారు ల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్యను అమలుచేస్తున్నా యని.



2023-24 నుంచి 2024 -25 వరకు తల్లి లేదా తండ్రి లేని, తల్లిదండ్రులు లేని 18 ఏళ్లలోపు 551 మంది బాల బాలికలకు ఈ పథకం ద్వారా నెలకు రూ. 4 వేలు చొప్పున దాదాపు రూ. 2.73 కోట్లు ఆర్థిక సహాయం అందించడం జరిగింద న్నారు. జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ఏర్పాటుచేసిన చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీలు క్రియాశీలం గా పనిచేసేలా చూడాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహాలు, పోక్సో, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగించా లని సూచించారు. జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాలు ద్వారా నాణ్యమైన పారదర్శకమైన సేవలందించా లని, రెస్క్యూ చేసిన బాలబాలిక లను జువైనెల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్- 2015 ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి వారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించాలని సూచించారు. ప్రతి నెలా సమన్వయ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం లోనూ, బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సమావేశంలో ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జువైనెల్ డిపార్ట్‌మెంట్ సూపరిం టెండెంట్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సువార్త, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, డీపీవోలు సత్యవతి, జ్యోతి, సీడబ్ల్యూసీ సభ్యులు రవి భార్గవ్, సీడీపీవోలు, డీసీపీయూ సిబ్బంది, పర్యవేక్షకులు, బాలల కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్వీలు భాగస్వాములుకండి

- ప్రత్యేక ప్రణాళికలతో విజయవాడ అభివృద్ధికి కృషిచేస్తున్నాం
- పేదలను పైకి తెచ్చేందుకే వినూత్నంగా పీ4 అమలు
- మార్గదర్శులుగా పెద్దఎత్తున ముందుకు రావాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే నగరమైన విజయవాడ సమగ్రాభివృద్ధిలో ఎన్ఆర్వీలు (నాన్ రెసిడెంట్ విజయవాడయన్స్ - %NRVians%) భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎన్ఆర్వీలతో పాటు పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులతో విజయవాడ నగర అభివృద్ధి, పీ4 విధానంపై ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన



విజయవాడకు కొత్త వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా వైబ్రెంట్ విజయవాడ కు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కనకదుర్గమ్మ ఆలయం, ప్రకృతి సోయగాల కృష్ణానదీతీరం, భవానీ ద్వీపం తదితరాలతో పాటు ఎన్నో చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉన్న విజయవాడ అభివృద్ధికి అందరి సలహాలు సూచనలతో ముందు కెళ్తున్నామన్నారు. ఈ క్రమంలో నే వివిధ భాగస్వామ్య పక్షాలతో నిరంతరం సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించా రు. నగరానికి ఓ బ్రాండ్ తీసుకొ చ్చేలా కృషిచేస్తున్నామని. బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్ కోసం ఇప్పటికే ఔత్సాహికుల నుంచి ఎంట్రీలు ఆహ్వానించామన్నారు. నగరం ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు నిలయమని. ఔత్సాహిక పారి శ్రామికవేత్తలను పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు కృషిచేస్తు న్నామని. ముఖ్యంగా సేవారం గంలో వృద్ధికి పుష్కల అవకాశా లున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాల కు అనుగుణంగా యువతో నైపుణ్యాల వృద్ధికి, ఉపాధి సృష్టికి, ఉద్యోగాల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించామ న్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రజల ఆరోగ్య భద్రత లక్ష్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నామ ని. క్లీన్ ఎయిర్ ప్రాజెక్టులను కూడా చేపట్టినట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**మార్గదర్శులుగా ముందుకు రావాలి:**
2029 నాటికి పేదరికాన్ని సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా పీ4 విధానాన్ని తెచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందని. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని. ఇప్పటికే 3,897 మంది మార్గదర్శులుగా ముందు కొచ్చారని, 30,617 కుటుంబాల ను దత్తత తీసుకున్నారన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ముందుకురావాల్సిన అవసరముందని పేర్కొ న్నారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్య అవసరాలు వంటివాటి విషయంలో మార్గదర్శులు చేయూతనిచ్చి, పేదరికం నుంచి బయటపడేలా చేస్తారని. ఎన్ఆర్వీలతో పాటు పీబీ సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అలుమ్ని అసోసియేషన్ కూడా బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా ముందుకురావాలని కోరారు. దీనిపై స్పందిం చిన ఎన్నార్వీలు, అలుమ్ని అసోసియేషన్ ప్రతినిధులు తమ జీవితాలకు మార్గం చూపిన విజయవాడ అభి వృద్ధితో పాటు పీ4 విధానంలో భాగమవుతామని పేర్కొన్నారు. ఎన్ఆర్వీలు పి.సురేష్, వై.మణిధర్, హర్షసాయితో పాటు పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేష న్ ప్రతినిధులు స్వరూప్, ఎ.ప్రశాంత్ చౌదరి, జీఎస్సీ బోస్, సుమబిందు అట్లూరి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛను పథకంలో విభిన్న ప్రతిభావంతు లు (దివ్యాంగుల) లో పునఃపరిశీ లన

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**



ఎన్టీఆర్ భరోసా పింఛను పథకంలో విభిన్న ప్రతిభావంతు లు (దివ్యాంగుల) లో పునఃపరిశీ లన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. పింఛన్ల పునఃపరి శీలన (రీ అసెస్మెంట్ ఆఫ్ పెన్షన్లు) లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య, జిల్లా పరిషత్, నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్లతో శనివారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 27,235 మంది విభిన్న ప్రతిభా వంతులకు చెందిన లబ్ధిదారులు ప్రతినెల పింఛన్లు పొందుతున్నా రన్నారు. వీరిలో శారీరక వైకల్యం, నేత్ర సమస్యలు,వినికిడి సమస్యలు, మానసిక అనారోగ్యం, మానసిక అస్వస్థత, బహుళ వైకల్యం వంటి విభాగాలకు చెందినవారు న్నారన్నారు. అయితే వీరిలో 15,607 మంది లబ్ధిదారుల పునః పరిశీలన పూర్తిచేయడం జరిగిందని, ఇంకనూ మిగిలిన 11,628 లబ్ధిదారుల పునః పరిశీలన కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసి పునః పరిశీలన (రీ అసెస్మెంట్) పూర్తి చేయాలని, క్యాంపుల సమాచారాన్ని లబ్ధిదారులకు ముందుగా తెలియజేయాల న్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డిసిహెచ్ఎస్ డా.కేవీఎస్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

## ఉదయభానుని మర్యాదపూర్వ కంగా కలిసిన వాల్మీకి సేవా సంఘం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**



జగ్గయ్యపేట పట్టణంలోని ఉదయభాను నివాసం నందు విజయవాడ 46 డివిజన్ కు చెందిన వాల్మీకి (బోయ) సేవా సంఘం వారు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు విజయవాడలోని 46 డివిజన్ నందు ఉన్న రామాలయం అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ అధ్యక్షులు బరిగే నరసింహారావు, కోశాధికారి శంభు వరప్రసాద్రావు, కార్యవర్గ సభ్యులు అన్న శ్రీను, కామినేని శ్రీనుబాబు, శ్రీలం సూర్యనారా యణ, భోగ్యం వెంకట్, జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పెనుగంచిప్రోలు మండల మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీను, కృష్ణాజిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ కొలగాని రాము, బీసీ నాయకులు కొహలూరి ప్రహల్లాద తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నిమ్మనపల్లి మండల కార్యదర్శిగా ఎన్ నరేష్ ఎన్నిక....

**నిమ్మనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 26**
సిపిఐ నిమ్మనపల్లి మండల కమిటీ సమావేశం నేడు మదనపల్లి పట్టణంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో నిమ్మనపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ నిమ్మనపల్లి మండల కార్యదర్శిగా ఎన్ నరేష్ ను ఏకీగ్రవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మదనపల్లి నియోజకవర్గ నాయకులు మాధవ్,రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు...



# కుప్పం మున్సిపాలిటీ కొత్తపేటలో ఎన్. వి.సి. వాలీబాల్ టోర్నమెంట్ను

**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూలై 26**
కుప్పంలోనిర్వహిస్తున్న ఎన్. వి.సి. వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభించిన కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం గారు ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని. ప్రతి ఒక్కరు చదువుతోపాటు ఉద్యోగంతో పాటు క్రీడల కూడా ఆడాలని , పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 22 కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తూరాన్ని పనులు చురుకుగా జరుగుతున్నాయని రాబోయే కొన్ని రోజులలో స్టేడియం నిర్మాణం పూర్తి అవుతుందని. ప్రతి ఒక్కరూ ఆ స్టేడియంలో నిత్యం క్రీడలాడుతూ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందడానికి ప్రయత్నించాలని, కోరారు. ఈ యొక్క టోర్నమెంట్ను నిర్వహిస్తున్న





కొత్తపేట ఇంచార్జ్ అప్పు కి అభినందనలు తెలిపారు. అదేవిధంగా కొత్తపేట ఎప్పుడు తెలుగుదేశ పార్టీకి కంచి కోటాని ఇక్కడ ఉండే ప్రజలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని రాబోయే రోజుల్లో కొత్తపేట ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు గారు టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్ గారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి గోపీనాథ్ గారు కుప్పం నియోజకవర్గ విస్తీర్ణ విభాగ కమిటీ సభ్యులు మంజునాథ్ గారు కొత్తపేట ఇంచార్జ్ అప్పుముకేశ్ గారు నాయకులు రాహుల్ కుమార్ గారు మహేంద్ర గారు హరినాథ్ గౌడ్ గారు కృష్ణన్ గారు నరసింహులు గారు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు తంగిరాల సౌమ్య నాయకత్వం లో కూటమి పాలన విధానాలు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం దాచవ రం గ్రామంలో శనివారం నాడు జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం (తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ) అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు చేరవేయడంలో భాగంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా, కూటమి ప్రభుత్వం యొక్క పాలనా విధానాలు, ప్రజా సంక్షేమం కోసం చేపడుతు న్న చర్యలు, స్థానిక సమస్యల పరిష్కారంపై తంగిరాల సౌమ్య వివరించారు.కూటమి



ప్రభుత్వం సుపరిపాలన లక్ష్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, "సుపరిపాలన" అనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య, రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న %ా%-4 (పబ్లిక్- ప్రైవేట్-పీపుల్-పార్టనర్షిప్) విధానాన్ని హైలైట్ చేశారు. ఈ విధానం ద్వారా ప్రజల సహకా రంతో పారదర్శకమైన సమర్థ వంతమైన పాలనను అందించ డం లక్ష్యంగా పెట్టుకున్నారు.
తంగిరాల సౌమ్య గ్రామస్థులతో సంభాషించి, వారి సమస్యలను వినడం వాటిని పరిష్కరించేందు కు తగిన చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినట్లు విమర్శిస్తూ, కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో పాటు ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కలిసి పని చేయడం ద్వారా, ప్రభుత్వం యొక్క సమన్వయ విధానం స్పష్టంగా కనిపిస్తుంది.

# ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారం..

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెండింగ్ రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు డిస్పోజ్ చేసే వరకు రెవెన్యూ సిబ్బంది సెలవులు రద్దు**

**రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 26 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అయన అన్నారు శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి



దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, , రేషన్ కార్డు దరఖాస్తుల సర్వే పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ చాలా నెమ్మదిగా ఉందని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామాదరఖాస్తులు కూడా వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించేందుకు సిద్దంగా పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 15 రోజులు రెవెన్యూ శాఖ అధికారులు చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు ను పరిష్కరించాలని అయన అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# దొర్నిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**అసాంఘిక,సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు**

**సరైన ధ్రువపత్రాలు లేని 03 ట్రాక్టర్లు 05 మోటార్ సైకిళ్ళు సీజ్ -ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి**




**నంద్యాల క్రైం, జులై 26, (రిపబ్లిక్ న్యూస్):**
ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ దొర్నిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామం నందు శనివారం ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ రూరల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల




పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా, గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 03 ట్రాక్టర్లు 05 మోటార్ సైకిళ్ళు సీజ్ చేయడంతోపాటు 19 మందిపై మోటార్ వెహికల్ చట్టం ఉల్లంఘన పై జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు వరప్రసాద్, నగీన, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థినికి గోల్డ్ మెడల్



**మహానంది, జూలై 26, (రిపబ్లిక్ న్యూస్):**
మహానంది వ్యవసాయ కళాశాలలో 2021- 23లో పీజీ చేసిన విద్యార్థిని వల్లూరి. సంధ్యారాణికి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ అందించినట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ వి. జయలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ అగ్రానమి అసోసియేట్ ప్రొఫెసర్ డా. మల్లీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సంధ్యారాణి "శనగ పంటలో రైజోబియం, సీవిడ్ ప్రభావం అంశంపై" పరిశోధన పూర్తి చేశారని చెప్పారు. ఈ నెల 24న జరిగిన ఎన్జీ రంగా యూనివర్సిటీ 57వ స్నాతకోత్సవం వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ద్వారా బంగారు పతకం అందుకున్నట్లు చెప్పారు. బంగారు పతకం అందుకున్న పీజీ విద్యార్థిని సంధ్యారాణిని కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# మహానందీశ్వర సన్నిధిలో ఏపీ స్టేట్ హైవేస్ ఎస్ఈలు పూజలు

**మహానంది, జూలై 26,( రిపబ్లిక్ న్యూస్):**
మహానందిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ హైవేస్ ఎస్ఈలు శ్రీనివాసరెడ్డి, మహేశ్వర రెడ్డి శనివారం పూజలు చేశారు. మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ మధు స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా వారు శ్రీ కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. దర్శనం అనంతరం వారికి స్థానిక అలంకార మండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని స్వామి, అమ్మవారి ప్రసాదాలు అందించి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ శశిధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

# కుప్పం నియోజకవర్గం, లోతల్లి తండ్రి లేని పిల్లలకు ప్రభుత్వం ఆదుకోవాలి





**శాంతిపురం(రిపబ్లిక్ న్యూస్ )జూలై 26**
శాంతిపురం మండలం శివరామపురం పంచాయతీ గట్టూరు గ్రామం నందు రమాదేవి D/o చిగుర్లపల్లి అప్పయ్యప్ప sc (మాల) కులమునకు చెందిన రమాదేవి సుమారు 17,సంవత్సరాలు ఏఎన్ఎం గా తమ విధులను నిర్వహించినది ఆమె ప్రమోషన్ మీదుగా శాంతిపురం మండలం రాళ్ళబుదుగురు పీహెచ్ లో ఏఎన్ఎం పోస్ట్ రాగా అక్కడ తమ విధులను నిర్వర్తిస్తూ ఉండగా 16/7/2025 రెండు గంటల 30 నిమిషాలకు కుప్పం చిత్తూరు జాతీయ రహదారి నందు ఎస్బిఐ బ్యాంకు ముందు యాక్సిడెంట్ అయ్యింది కాగా 108



ద్వారా,పిఎస్ మెడికల్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం బెంగళూరు మణిపాల్ హాస్పిటల్ కి చికిత్స పొందడం జరిగినది అయినా మా ప్రయత్నం వృధా కాగా అక్కడి నుండి కుప్పం ఏరియా హాస్పిటల్ కి తరలించగా అక్కడ తుది శ్వాస వదలడం జరిగింది ఆమెకు వైద్యం కోసం సుమారు 10 నుండి 15 లక్షల దాకా ఖర్చు అయినది. ఆమెకు భర్త చనిపోగా ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఉండగా తల్లి తండ్రి లేని ఆ ఇద్దరు పిల్లల భవిష్యత్తును తలచుకుంటూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నాము. కావున పిల్లల యొక్క భవిష్యత్తు వారి యొక్క చదువు గురించి సహాయపడాలని ప్రభుత్వాన్ని బాధ్యత కుటుంబ సభ్యులు. కోరుకుంటున్నారు

# రిజర్వేషన్ పితామహుడు ఛత్రపతి సాహుమహారాజ్ కి చిత్తూర్ బి. ఎస్. పి పార్టీ శ్రేణుల నివాళులు

**చిత్తూర్ టౌన్ 26 జులై ( రిపబ్లిక్ న్యూస్ ):**
భారత రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహుజి మహారాజ్ వారు తన రాజ్యంలో రిజర్వేషన్లను అమలుపరిచిన జూలై 26న దినాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన -%దీూా% చిత్తూరు జిల్లా అధ్యక్షులు, పి.సురేంద్రబాబు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉదయ్ కుమార్. ఈ కార్యక్రమంలో వీరితో బాటు జిల్లా కోశాధికారి మద్దెల బాబు, జిల్లా సెక్రెటరీ భాషూద, గంగాధర్ నెల్లూరు అసెంబ్లీ ఇంచార్జ్ భాను చంద్ర మరియు భారీ సంఖ్యలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో కార్గిల్ విజయ్ దివస్

**అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**ఆకట్టుకున్న దేశభక్తి ప్రసంగాలు, నాటక ప్రదర్శన**







**తాండూరు జూలై 26 (రిపబ్లిక్ న్యూస్)**దేశ రక్షణ లో ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల త్యాగం చిరస్మరణీయమని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్ పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణంలోనీ కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో కార్గిల్ విజయ్ దివస్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ప్రశాంత్ కుమార్ డైరెక్టర్ సతీష్ , విద్యార్థులతో




కలిసి అమరవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..1999లో శత్రుదేశమైన పాకిస్తాన్తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన విజయాన్ని విద్యార్థులకు వివరిస్తూ స్మరించారు. కార్గిల్ యుద్ధంలో దేశభక్తి త్యాగం వంటి వి విద్యార్థులకు వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జవానుల త్యాగం మరువలేనివని అన్నారు. అలాగే పాఠశాలవిద్యార్థులు వీరా జవానుల త్యాగాలను గుర్తు చేస్తూ ప్రసంగాలను ఇచ్చారు మరోవైపు భారత సాయుధ దళాల చేసే యుద్ధం పై నాటక రూపంలో ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శన ప్రసంగాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్లు తదితరులు ఉన్నారు

# మోటర్ కేబుల్ వైర్లు చోరీ జరగకుండా సిసి కెమెరాలు

**రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు**

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జులై 26**
రామసముద్రం మండలంలో ఈ మద్యకాలంలో కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్నా సంఘటనలు వినబడుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్ల వద్ద రాత్రిపూట దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి.కావున రైతులందరూ తమ




మోటార్ల దగ్గర ఉన్న కేబుల్ ను భూమిలో పాతి పెట్టడం గాని కాపలా ఉండటం గాని అవకాశం ఉంటే తక్కవ ధరకు మార్కెట్ నందు అందుబాటులో ఉన్న తక్కువ ధర గల మంచి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు.రైతులు వారి యొక్క పొలాల వద్ద చిన్న గది ఏర్పాటు చేసుకొని పనిముట్లను,ఎరువులు, మందులను భద్రపరుచుకోవాలని తెలిపారు.

# బంగారు కుటుంబాల సర్వేలో పేదలను గుర్తించి భవిత మార్చాలి

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జులై 26**
రామసముద్రం మండలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు %జూ%4 కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి మునుస్వామి నాయక్ ఆధ్వర్యంలో బంగారు కుటుంబాలను సర్వే చేసి గుర్తించాలని అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నిరుపేద వర్గానికి




చెందిన కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థికంగా సహాయం చేసేందుకు బంగారు కుటుంబాల దత్తత ఎంపిక నమోదు ప్రక్రియ ఎలా చేయాలి అన్నది తెలియజేశారు.ఎవరైతే పేదరికంలో 20% కంటే దిగువన ఉంటారో వారిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసి వారికి తగు ఇక సహాయం స్కిల్ సహాయం అందించడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందులు,కార్యదర్శి, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## జూనియర్ కళశాలలో న్యాయ విజ్ఞాన సదస్సులో, మెట్ పల్లి సీనియర్ సివిల్ మెజిస్ట్రేట్ నాగేశ్వర్ రావు.

**ఇబ్రహీంపట్నం జగిత్యాల జిల్లా జూలై 26 (రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి సీనియర్ సివిల్ మెజిస్ట్రేట్ నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సంజీవ్ అధ్యక్షతన మండల న్యాయ సేవాదికార సంస్థ సౌజన్యంతో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు మెట్ పల్లి సీనియర్ సివిల్ మెజిస్ట్రేట్ నాగేశ్వర్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చట్టాలపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో కలిగి తమ హక్కులు అనుభవిస్తూనే



బాధ్యతలను కూడా నిర్వర్తించాలన్నారు. వివిధ రకాల చట్టలగురించి విద్యార్థులకు వివరించారు.ముఖ్యంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చక్కగా చదువుకొని జీవితంలో పైకి ఎదగలన్నారు.బెట్టింగ్ ఆప్,ఆన్లైన్ మోసాలు,సైబర్క్రైమ్ తదితర నేరాల గురించి విద్యార్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ సంజీవ్,ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్, పి.పి చెట్లపెల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు దయాకర్ వర్మ, జిల్లపెళ్లి రాందాస్, మన్నే గంగాధర్, మగ్గిడి వెంకటనర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, వడ్డెపల్లి శ్రీనివాస్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, రాజేందర్ రావ్,వొజ్జెల శ్రీనివాస్,రాంపెల్లి జగన్,అలాల శంకర్, సంఘం సాగర్, శేఖర్, శ్రీధర్ రెడ్డి,రాజశేఖర్, సుధాకర్, చింతకుంట శంకర్, అజయ్ రెడ్డి, రాజేందర్ , పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో చేరిన ప్రజలకు పరమర్శ

## బిజెపి పార్టీ నాయకులు తుకారం

**సిరికొండ 26 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండల కేంద్రంలోని రాంపూర్ గూడా గ్రామానికి చెందిన పలువురు రిమ్స్ ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతున్న రాంపూర్ గూడ గ్రామానికి చెందిన కదం. సుశాంత్,రాథోడ్. సురేష్, సుశాంత్, చౌహాన్.అనిల్,సుధాం లను శనివారం బిజెపి పార్టీ మండల నాయకులు తుకారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, డెంగ్యూ వ్యాధి నుండి త్వరగా కోలుకోవాలని తనవంతుగా మీకు సహాయ సహకారాలు అందిస్తానని వారికి తెలిపారు. రాంపూర్ గూడ రాంపూర్ గ్రామపంచాయతీ ప్రజలందరూ కూడా ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.భారీ వర్షాలు ఉన్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదిలాబాద్ జిల్లా ఎం. పి నగేష్



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
కొద్దిరోజుల క్రితం అస్సాం రాష్టం లో జరిగిన 20 కిలోమీటర్ల పరుగు లో భాగంగా వీర మరణం పొందిన అస్సాం రైఫైల్ విభాగని కి చేందిన జవాన్ నాలావుల ఆకాష్ కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆకాష్ చిత్ర పటానికి పూల తో నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు



ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతి కి సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లా వెళ్లాలా ఆడుకుంటామని తమ కుటుంబానికి ఏదైనా సమస్య ఉంటే తమ వద్దకు చెప్పాలని అదేవిదంగా ఆకాష్ కు సంబంధించని అన్ని వివరాలు తెలుసుకొని కేంద్రం లో చర్చిస్తానని వారికీ తగిన న్యాయం చేకూరేలా చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే ఆకాష్ కు సంబంధినా పూర్తి సమాచారం పంపాలని కార్యకర్తలకు సూచించారు. వారి వెంట మండల నాయకులు మాజీ జడ్పిటిసి కొత్త శంకర్, అల్కా గణేష్, నానం రమణ, న్యాయవాది ఎట్టం రాములు, మాజీ సర్పంచ్లు అల్లం రాజు, కుర్మే నరమ్మా లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ మురళి, రాజేశ్వర్, , శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి రమణ రెడ్డి, భూషణ్, భీంరావ్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రావణమాసం పూజలు

## వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన

### పురాణ గాథలపై క్విజ్ పోటీలు , బహుమతుల ప్రధానం







**తాండూరు, (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణంలో శ్రావణమాసం పూజలు ప్రారంభమయ్యాయి. తాండూరు పట్టణంలోని వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో పట్టణం లోనీ నగరేశ్వర దేవాలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసంలో మొట్టమొదటి శుక్రవారం తో దేవాలయంలో వాసవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే మహిళలు భక్తి శ్రద్దలతో అమ్మారిని ప్రార్థిస్తూ పూజలు కుంకుమార్చన చేశారు. అదేవిధంగావాసవీ మహిళ సంఘం అధ్యక్షురాలు కోట్రిక నాగలక్ష్మీ, కార్యదర్శి మంకాల స్వప్న, కోశాధికారి సంఘం శెట్టి శోభల ఆధ్వర్యంలో పురాణాల పై వాసవి మహిళలకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన



విజేతలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్మళ సహకారంతో భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు కోట్రిక నాగలక్ష్మీ మాట్లాడుతూ.. ప్రతి శ్రావణమాసంలో కన్యకా పరమేశ్వరి వాసవి మాత దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. శుక్రవారం రోజున ప్రత్యేక అభిషేకము కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు అదేవిధంగా పురాణ గాతలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఉద్దేశంతో క్విజ్ ఫోటోలను కూడా నిర్వహించడం



జరిగిందని తెలిపారు విజేతలైన వారికి బహుమతులు అందజేయడం జరిగిందని అన్నారు. మన పురాణాల హితిహాసాలను తెలుసుకోవడం ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, మహిళ భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రావణమాసం 30 రోజులు నిత్య భజన కార్యక్రమము



**రాయికల్, జులై 26:( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామములోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం 30 రోజులు భగవాన్ నామ స్మరణ నిత్య భజన కార్యక్రమము శుక్రవారం నుండి ప్రారంభం అయినది.శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయ హనుమాన్ భజనమండలి వారి ఆధ్వర్యంలో గత 20 సం. లనుండి ప్రతి సంవత్సరం శ్రావణమాసం 30 రోజులు నిత్య భజన కార్యక్రమము కోనసాగుతుంది అని లోక కళ్యాణార్థం హైందవ సంప్రదాయము ప్రకారం కలియుగంలో భగవాన్ నామ స్మరణను మించిన అధ్యాత్మిక కార్యక్రమము మరోకటి లేదు అని అనుమల్ల మల్లేశం తెలిపినారు ఎంతో పవిత్రంగా హనుమాన్ భజనమండలి సభ్యులు అందరు ఇట్టి కార్యక్రమము లో ప్రతి సంవత్సరము పాల్గొంటున్నారు. శ్రావణ మాసం 30 రోజులు నియమ నిష్టలతో ఇట్టి నిత్య భజన కార్యక్రమము కొనసాగుతుందని భజనమండలి ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య తెలిపారు.ఇట్టి కార్యక్రమము లో హనుమాన్ భజన మండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య,ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీ నర్సయ్య, గౌరవ అధ్యక్షులు బండారు ముత్తయ్య, క్యాషియర్ అనుమల్ల మల్లేశం,ప్రచార కార్యదర్శి ఉరుమడ్ల వాసు, ఎంబారి మల్లేశం,వేముల వెంకటయ్య, ఎల్లశ్వరం అశోక్, పోలస ప్రభాకర్ బోమ్మకంటి సురేష్,ఎండపల్లి శేఖర్, పోల రమేష్, కొప్పుల గంగారెడ్డి, సాగి వినోద్ రావు,వేణు రావు, కట్ట రవిందర్ రావు,గోపాల్ రెడ్డి , బొజ్జ దేవేందర్ రావు, దేవాలయ అర్చక పూజారి గురు లింగు మఠం విక్రమ్ అయ్యవారు తదితరులు ఫాల్గొన్నారు.

# పిచ్చికుక్కల దాడిలో లేగ దూడలు మృతి







**మెట్ పల్లి (జగిత్యాల జిల్లా) జూలై 26 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా పిచ్చి కుక్కలు దాడులు చేయడంతో లేగ దూడలు మృత్యువాత పడుతున్నాయి. పాడి రైతులు పశు వైద్యులకు సమాచారం అందించినప్పటికీ స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రాథమిక పశు వైద్య కేంద్రంకు కుక్కలు దాడి చేశాయని తెలిపేందుకు గ్రామస్తులు వెళ్లినప్పటికీ అక్కడ ఎవరూ లేకపోవడంతో వెనుదిరుగుతున్నామని బాధితులు వాపోయారు. డాక్టర్లు ఏరోజు సమయానికి ఉండరని ఫోన్ చేస్తే స్పందించరని బాధితులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ... మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన రైతులం వ్యవసాయం చేసుకుంటూ పాడి పశు వులతో జీవనోపాధి పొందుతున్నామని కానీ కొద్ది రోజుల నుండి గ్రామంలో సుమారు 8 పిచ్చి కుక్కలు చేలలో గడ్డి మేస్తున్న సుమారు 10 దూడలపై దాడులు చేస్తూ వాటి ప్రాణాలు హరిస్తున్నాయని గ్రామస్తులన్నారు. పిచ్చికుక్కలు దూడలపై దాడి చేశాయని వెటర్నరీ డాక్టర్లకు సమాచారం అందించగా వారు లేనిపోని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1962 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫిర్యాదు చేయగా అంబులెన్స్ వచ్చినప్పటికీ అందులో ఎటువంటి మందులు గాని చికిత్సకు ఉపయోగించే ఎటువంటి వస్తువులు గాని కనీసం పేపర్ పై మందులు రాసేందుకు డాక్టర్ల వద్ద పెన్ను కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వీరిని వైద్యులుగా తీర్చిదిద్దేందుకు రైతుల డబ్బులు ఖర్చుపెడుతలేరా మరి డాక్టర్లకు రైతులపై ఇంత చిన్న చూపేందుకు అని అసహనం వ్యక్తం చేశారు. పై అధికారులు వెంటనే స్పందించి విధులను దుర్వినియోగం చేస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తమకు తక్షణమే న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నామన్నారు.

# కార్గిల్ యుద్ధంలో చనిపోయిన అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించిన లయన్స్ క్లబ్ మెంబెర్స్



**మెట్ పల్లి జులై 26 (రిపబ్లిక్ న్యూస్ )** మెట్టుపల్లి లయన్స్ క్లబ్బు వారి ఆధ్వర్యంలో ఈ రోజు కార్గిల్ విజయ దివస్ సందర్భంగా సాయంత్రం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో కార్గిల్ యుద్ధంలో చనిపోయిన అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు మెట్టుపల్లి లయన్స్ క్లబ్ సభ్యులు పాకిస్తాన్ దేశ సైన్యం మన భారత భూభాగం కార్గిల్లో కి వచ్చిన తరిమి తరిమి కొట్టిన మా వీర సైనికుల విజయం కార్గిల్ పోరాటంలో విజయం సాధించిన సందర్భంగా భారతదేశంలో విజయోత్సవాలతోపాటు ప్రాణాలు అర్పించిన మన వీర సైనికులకు నివాళులర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ , జెడ్ సి పోలీస్ శ్రీనివాస్ , ఇల్లెందుల శ్రీనివాస్, దొంతుల ఆంజనేయులు, మర్రి భాస్కర్, ముక్క మృత్యుంజయ, ఆల్ రౌండర్ గంగాధర్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని లు పాల్గొన్నారు.

# కార్గిల్ విజయ దివాస్ నివాళులు

## యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక ఆధ్వర్యంలో



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 25 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాకగ్రామంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవ దివాస్ సందర్భంగా నివాళులు అర్పించారు దేశభద్రతలో మన భారత సైనికుల పోరాటం ఎంతో గొప్పది 1999 మే 3 నా కార్గిల్ జిల్లాలో నియంతరణ రేఖ వెంబడి భారత పాకిస్తాన్ మధ్య కార్గేల్ యుద్ధం ప్రారంభమైందని దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ నేమ్ ను పెట్టింది అంతటి చలిలో మంచులో పర్వతాలలో దాదాపు 60 రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారు ,527 మంది భారత సైనికులు అమరులయ్యారు , చివరికి జులై 26 అరుణ భారత్ భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పి కొట్టి భారత దేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించింది, ఇలా మన భారత సైన్యం పోరాటంలో అనేకమంది సైనికులు అమరులయ్యారు వారిని స్మరించుకుంటూ మనం ఈ కార్గిల్ విజయోత్సవ దివాస్ ని జరుపుకుంటున్నమని యువకులు పేరోన్నారు అందులో భాగంగా ఈ రోజు అమరులైన జవానులకు నివాళులర్పించడం జరిగిందని తెలిపరుఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ సభ్యులు రేషవేణి మహేష్ రాకేష్ రిషి ఇర్ఫాన్ నితిన్ రాహుల్ ఆదర్శ్ కుమార్ మరియు యువజన నాయకులు లక్ష్మణ్ మహేష్ రాము మధు చారి తదితరులు పాల్గొన్నారు

# మహా మెగా జాబ్ మేళా కు విశేష స్పందన

## పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగులు





**ఇచ్చోడా జులై 26 (రిపబ్లిక్ న్యూస్)** ఇచ్చోడా మండలం లోని స్థానిక రాయిల్ గార్డెన్ లో మహా మెగా జాబ్ మేళా కార్యక్రమం బోథ్ నియోజకవర్గం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆధ్వర్యంలో లో నిర్వహించారు దాదాపు 60 కంపినిలు స్టాల్స్ ఏర్పాటు చేసి ఇంటర్వ్యూ లను నిర్వహించారు ప్రతిభ కలిగిన వారికీ వారి నైపుణ్యలను, మెరిట్ లను బట్టి వారికీ ఉద్యోగ అవకాశలు అందించనున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గ చరిత్రలో తొలి సారి మహా మెగా జాబ్ మేళా నిర్వహించమని నిరుద్యోగ సమస్య లేకుండా చూసే విదంగా చదువుకున్న ప్రతి నిరుద్యోగి కి ఉద్యోగ అవకాశాలు అందించేవిదంగా ఉన్నత చదువులు చదివి ప్రభుత్వం ఉద్యోగాలు రాక ఎందరో యువకులు మనస్తపనికి గురి అయి అయోమయం లో వున్నా వారికీ తమ కుటుంబ పరిస్థితులను వారు చూసుకోవాలని. వారి కుటుంబలకు బాసటగా వుండే విదంగా తమ నియోజక వర్గం లో నిరుద్యోగ సమస్య రాకుండా కేసీఆర్, కెటీఆర్ వారి ఆదేశాలను పాటిస్తూ ప్రతి కుటుంబానికి ఒక సోదరుడుగా వుంటూ అందరికి న్యాయం చేసే విదంగా ఎక్కడ లేని జాబ్ మేళా నిర్వహించమని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి వర్యులు జోగు రామన్న, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవాలక్ష్మి, ఖానాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ జాన్సీన్ నాయక్, మాజీ జెడ్పిటిసి రాజనాల సంధ్యారాణి, మాజీ ఎంపిపి తులా శ్రీనివాస్,నిమ్మల ప్రితం రెడ్డి,పార్టీ మండలల కన్వీనర్ లు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



**నంద్యాల జూలై 26( రిపబ్లిక్ న్యూస్) :**
2023 సార్వత్రిక ఎన్నికల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడానికై బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ఎన్ డి ఎ ప్రభుత్వం తీసుకున్న రాజ్యాంగ విరుద్ధమైన క్యాబినెట్ నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాల సాగునీటి హక్కులకు శరాఘాతమైనప్పటికి, అప్పుడు అధికారంలో వున్న వైయస్ఆర్ సిపి ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ కు జరిగే తీవ్ర నష్టాన్ని పట్టించుకోకుండా ఉదాసీనంగానే వ్యవహరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్నాయని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మండిపడ్డారు.

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం కెసి కెనాల్ నీటి వాటాపై వినిపిస్తోన్న వాదనలపై బొజ్జా స్పందిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ..ప్రపంచ వారసత్వ సాగునీటి సంపదగా గుర్తింపు పొందిన అత్యంత పురాతనమైన కేసి కెనాల్ కు బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 39.9 టి ఎం సి ల నీటి వాటాను 18.51 టి ఎం సి లకు తగ్గించి, ఆదా అయిన నీటిని తెలంగాణకు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ముందు వాదనలో వినిపిస్తోందనీ ఇది కేవలం కేసీ కెనాల్ నీటి హక్కులకు తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రమే కాదనీ ఇలాంటి వాదనలనే ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రాజెక్టుల మీద తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ వలన ఇలాంటి అసంబద్ధమైన వాదనలను తెలంగాణ ప్రభుత్వం చేయడానికి అవకాశమిచ్చిందనీ.. కొత్త టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ప్రకారం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నీటి వాటాలను కేటాయిస్తే రాయలసీమలో ఉన్న అన్ని ప్రాజెక్టులు కేవలం "స్మారక చిహ్నాలు"గా మిగిలడమే గాక ఎడారి ప్రాంతంగా మారే ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పార్లమెంట్ లో రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసారనీ..అదే బచావత్ ట్రిబ్యునల్ కృష్ణా జలాలపై ఆధారపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్మించిన, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అన్నింటికీ నీటి కేటాయింపులు కల్పించిందనీ... ప్రాజెక్టుల వారీగా కేటాయించిన నీటిని ఆ ప్రాజెక్టులకే కొనసాగించే విధంగా బ్రిజేష్ కుమార్ కు "టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్" ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కూడా పొందుపరిచిన విషయాన్ని బొజ్జా గుర్తు చేసారు.ఈ విధంగా హక్కులు పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మరీ ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టుల నీటి హక్కులను తగ్గించి, ఆ విధంగా ఆదా అయిన నీటిని తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించుకునే అవకాశం కల్పించే లాగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు "కొత్త టర్మ్స్ ఆఫ్ రెఫెరెన్సు"ను ఇస్తూ కేంద్రంలో ఉన్న బిజెపి ఆధ్వర్యంలోనీ ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు అక్టోబర్ 4, 2023 న క్యాబినెట్ నిర్ణయం తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర ద్రోహం తలపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తేవాలని పాలకుల దృష్టికి తీసుకొచ్చినా నేటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

రాష్ట్ర విభజన అంశాలను త్వరగా పూర్తిచేసి రెండు రాష్ట్రాల మధ్య సఖ్యత ఏర్పాటు చేయవలసిన బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా రాజకీయ లబ్ధి కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జుట్లకు ముడివేసి లాభం పొందాలని ఎదురుచూస్తున్నదనీ ఇలాంటి దిగజారుడు బిజెపి పార్టీ చర్యలను ఆంధ్రప్రదేశ్ సమాజం ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తమ అధినాయకులను గుడ్డిగా నమ్ముతూ జరుగుతున్న పరిణామాల పట్ల నిర్లిప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాజం మేల్కొనాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. మన నీటి హక్కులపై ప్రజా ప్రతినిధుల ఇప్పటికైనా దృష్టి పెట్టిలాగా సమాజం ఒత్తిడి పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి కొత్త టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ను రద్దు చెయ్యాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడానికి ప్రజాప్రతినిధుల బాధ్యత చేపట్టాలని బొజ్జా విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

**వీర సైనికులకు సత్కారం -. సైనికుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకం: డాక్టర్ రవి కృష్ణ**




కార్గిల్ విజయ్ దినోత్సవం సందర్భంగా సైనికులను సత్కరిస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్.

**నంద్యాల జులై 26 (రిపబ్లిక్ న్యూస్) :**
శనివారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీర సైనికులను సత్కరించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ నిర్వహణలో, సీనియర్ లయన్స్ సభ్యులు జి. రవి ప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రంగనాయకులు, అమృత్సర్ సెక్టర్ లో హవాల్దర్ గా ఇటీవలి ఆపరేషన్ సింధూరులో పనిచేసిన వై. శ్రీనివాసులను శాలువ, పూలమాల, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.ఎమ్.ఎ. మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1999లో కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైనికుల్ని తరిమికొట్టి భారత ఆధీనంలోకి తెచ్చుకున్న ఈ రోజును కార్గిల్ విజయ దినోత్సవం గా నిర్వహించి,అమరులైన వీర సైనికులకు నివాళులర్పించి వారి త్యాగాలను మననం చేసుకుంటామని అన్నారు. వారి స్ఫూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ అధ్యక్షుడు ఏ.వి.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ సరిహద్దులలో అహర్నిశలు దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గుర్తుంచుకుని,దేశ సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు రంగనాయకులు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో ఎందరో ప్రాణ త్యాగం వలన కార్గిల్ ని మన ఆధీనంలోకి తెచ్చుకోగలిగామని అన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతి ఏటా కార్గిల్ విజయ దివస్ రోజున మాజీ సైనికులను, విధుల్లో ఉన్న సైనికులను ఆహ్వానించి సత్కరించడం ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, ఏవిఆర్ ప్రసాద్ లతో పాటు లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, కార్యక్రమం స్పాన్సరర్ రవి ప్రకాష్ , రీజియన్ చైర్మన్ పీ.వీ.సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్,లయన్స్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, భవిరిశెట్టి శ్రీకాంత్, రమణయ్య, చంద్రమోహన్, పోసిన సుబ్బారావు, యూసుఫ్, రామయ్య పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న భవనాల్లో విద్యార్థులను ఉంచొద్దండి

**శిథిలావస్థలో ఉన్న భవనంలో పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం**

**ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహం ఆకస్మిక తనిఖీ - జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**





**నంద్యాల, జూలై, 26 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ఆళ్లగడ్డలో శిథిలావస్థలో ఉన్న భవనంలో గిరిజన సంక్షేమ విద్యార్థులకు పాఠశాలను కొనసాగిస్తుండడంపై గిరిజన సంక్షేమ వసతి గృహ నిర్వాహకులు, ఇంజనీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం వేరొక గృహంలో వసతి మరియు పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.శనివారం ఆళ్లగడ్డలోని గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా భవనాన్ని పరిశీలించారు. భవనం చాలా చోట్ల శిథిలావస్థకు వచ్చిందని వెంటనే వసతి గృహంలో ఉన్న 192మంది విద్యార్థులను ఇళ్లకు పంపించి వేరొక వసతి గృహంలో ఏర్పాటు చర్యలు తీసుకోవాలని వసతి గృహ అధికారులను ఆదేశించారు. భవనం శిథిలావస్థలో ఉందని గత ఐదు రోజుల క్రితం పత్రికల్లో వార్తలు వచ్చినా కూడా చర్యలు తీసుకోకపోవడం పై గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ తీవ్రంగా మండిపడ్డారు. జిల్లాలో అధిక వర్షాల వల్ల శిథిలావస్థలో ఉన్న భవనానికి ఏ సమయంలోనైనా ఏదైనా ప్రమాదం జరిగితే అందులో ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటి అని సంక్షేమ వసతి గృహ అధికారులను ప్రశ్నించారు.

ఆళ్లగడ్డ లోని కందుకూరు రోడ్డు నందు ఉన్న నూతన భవనంలోకి మార్చనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న గృహంలోకి విద్యార్థులను జాగ్రత్తగా తరలించాలన్నారు. నూతన భవనంలోకి మార్చిన వెంటనే విద్యార్థుల చదువుకున్న దృష్టిలో ఉంచుకొని వెంటనే పాఠశాలను ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చిన భవనంలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు ఉండేటట్టు చూడాలని ప్రిన్సిపల్ కు సూచించారు.

అదేవిధంగా కందుకూరు రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతతో పనులు చేపట్టి పాఠశాలను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను, పాఠశాల సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో వివిధ భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో ఏవైనా శిథిలావస్థలో ఉంటే సదరు భవనాలలో ఎటువంటి పరిస్థితులలో విద్యార్థులను ఉంచకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం పడకండ్లలో శిథిలావస్థలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలనుకూడా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణం, వంట గది పరిశుభ్రంగా లేవని, పాఠశాల గదులన్నిటికీ చీలికలు, ప్యాచ్ వర్క్ ఉండడాన్ని గుర్తించి వెంటనే పాఠశాలను పరిశీలించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.జిల్లాలో అధిక శాతం వర్షపాతం నమోదవుతున్న కారణంగా వసతి గృహాలు నిర్వహిస్తున్న భవనాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సంక్షేమ వసతి గృహ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీ గుర్రప్ప, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**

**పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మోడల్ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**ఆళ్లగడ్డ, జూలై 25( రిపబ్లిక్ న్యూస్)::**ఆళ్లగడ్డ మండలం, పడగండ్ల గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో 1,వ తరగతి నుంచి 5,వ తరగతి వరకు విద్యార్థులు ఉన్నారని వీరికి ఒక్కొక్క క్లాస్ కు ఒక టీచర్ ఉన్నారన్నారు. మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలన్నారు. ఆదర్శ పాఠశాల అంటే ప్రతి అంశంలోనూ ఏ గ్రేడ్ లో ఉండాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నాయని ఉపాధ్యాయులు చొరవ తీసుకొని పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మోడల్ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు. ఇకనుంచి పాఠశాలలను తరచూ విజిట్ చేయడం జరుగుతుందని పాఠశాలల్లో అపరిశుభ్రత నెలకొన్నట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్కడ ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

# పట్టు పరిశ్రమ శాఖ ,సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన సదస్సు.




**నంద్యాల జూలై 26( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల జిల్లా పట్టు పరిశ్రమ శాఖ వారి కార్యాలయం నందు డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్, ఏ. పి గుంటూరు గారి ఆదేశాల మేరకు సమాచారం హక్కు చట్టం – 2005 పైన లాయర్ .అడిగ శ్రీధర్ అవగాహన సదస్సు నందు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కె . నగేష్ జిల్లా పట్టు పరిశ్రమ అధికారి,నంద్యాల %ఁ% సహాయ సంచాలకులు,ఆత్మకూరు హాజరు అయ్యారు..ఈ కార్యక్రమంలో లాయర్ శ్రీధర్ విపులంగా సమాచార హక్కు చట్టం లోని అన్ని అంశాలను,ప్రభుత్వ ఉద్యోగులకు దాని ప్రాధాన్యత ,అందులోని సెక్షన్స్ మరియు ప్రభుత్వ ఉద్యోగిని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఎలా ఇవ్వాలి,ఏమేమి ఇవ్వాలి, సి సి ఏ రూల్స్ మరియు ఇంకా ఎన్నో నూతన చట్టాలు గురించిన అంశాలను ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరిగినది.అలానే జిల్లా పట్టు పరిశ్రమ అధికారి మాట్లాడుతూ సంచాలకుల వారి ఆదేశాల మేరకు పట్టు పరిశ్రమ శాఖలో తప్పని సరిగా సమాచార హక్కు చట్టం అమలు చేస్తూ సకాలం లో సమాచారం అందించాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు,నంద్యాల పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది సుమారుగా 50 మంది పాల్గొన్నారు..

# గడివేముల పోలీస్ స్టేషన్ ఆవరణలో స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ పై అవగాహన

**సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి**



**నంద్యాల క్రైం, జులై 26, (రిపబ్లిక్ న్యూస్):** గడివేముల గ్రామం నందు గల స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిల్లలను తరలించే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాల గురించి వివరించడం జరిగింది. బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పర్మిట్, ఫిట్నెస్, పొల్యూషన్ లాంటి ధృవీకరణ పత్రాలను అప్డేట్ చేసుకోవాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫాం, స్కూల్ బస్సులలో అగ్నిమాపక పరికరాలు, ఇనుప మెష్ తో విండో బ్లాకింగ్, రోజువారీ బస్సు కండిషన్ తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్, పికప్, డ్రాప్ సమయంలో విద్యార్థులతో దురుసుగా ప్రవర్తించడం, కొత్త ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు, కొత్త జరిమానా మొత్తాల గురించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.

# రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీసులు




**నంద్యాల క్రైం, జులై 26, (రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి శనివారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుంది. అందులో భాగంగా శనివారం ఆళ్లగడ్డ డీయస్పీ ప్రమోద్, పట్టణ సీఐ యుగంధర్, యస్సై జయప్ప, ఆళ్లగడ్డ నాలుగు రోడ్ల కూడలి వద్ద ఆటో డ్రైవర్లు, వాహనదారులకు హెల్మెట్ వాడకం, సీటుబెల్ట్ ధరించుట, అన్ని రకాల వాహన పత్రాలు కలిగి ఉండటం, సెల్ ఫోన్ డ్రైవింగ్, త్రాగి వాహనాలు నడపటం వల్ల నష్టాలు మొదలైన రహదారి భద్రత విషయాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రమాద సమయంలో హెల్మెట్ లేకపోతే ద్విచక్రవాహనదారులు ఎక్కువ ప్రమాదానికి గురవుతారని, హెల్మెట్ ఒక నిబంధన మాత్రమే కాకుండా జీవితాన్ని రక్షించే సాధనం అని అన్నారు. పిల్లలతో, ఎక్కువ ప్రయాణికులతో ఆటోలు ఓవర్లోడ్ చేయడంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్.హెచ్.40 హైవే మీద ప్రయాణిస్తున్న సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇటీవల పి.వి.ఎస్.ఆర్ గోదాముల దగ్గర ఆళ్లగడ్డ ఎంట్రీ వద్ద జరిగిన మార్పుల గురించి వివరించారు. ఎన్.హెచ్. ఏ.ఐ సహకారంతో కొత్తగా సర్వీస్ రోడ్డు నిర్మించబడింది. గతంలో వాహనాలు వ్యతిరేక దిశలో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పుడు కొత్త మార్గాన్ని ఉపయోగించి వాహనదారులు దిశా సూచనలను అనుసరించి సురక్షితంగా ప్రయాణించాలి అని ఆయన సూచించారు. నేషనల్ హైవే పైన నంద్యాల వైపున పి.వి.ఎస్.ఆర్ గోడవున్ల వద్ద నంద్యాల వైపు వెళ్లే బస్సులు, లారీలు తప్ప మిగిలిన వాహనదారులు పి.వి.ఎస్.ఆర్ గోడవున్ కు ప్రక్కన క్రొత్తగా నిర్మించిన సర్వీసు రోడ్డు ద్వారా వెళ్లి జంక్షన్ వద్ద రోడ్డు దాటాలి. నంద్యాల వైపు నుండి ఆళ్లగడ్డ పట్టణంలోకి వచ్చే వాహనాలు క్రొద్దిగా ముందుకు వచ్చిన తర్వాత బారికేడ్ల ప్రక్కనుండి టౌన్ లోపలికి రావాలి. కడప వైపు దోశ హౌస్ హోటల్ వద్ద నుండి ఎలాంటి బస్సులు లేక లారీలు టౌన్ లోకి రాకూడదు, లింగందిన్నె ఫ్లైఓవర్ వద్ద నుండి టౌన్ లోపలికి రావాలి. బస్సులు, లారీలు పట్టణంలో నుండి బస్టాండు మీదుగా కడప వైపు వెళ్లేటపుడు లింగందిన్నె ఫ్లైఓవర్ వద్ద నేషనల్ హైవే లోకి వెళ్లాలి. బస్సులు, లారీలు పట్టణంలో నుండి నంద్యాల వెళ్లేటపుడు కోర్టు రోడ్డులో కాకుండా కోయలకుంట్ల రోడ్డులో చింతకుంట్ల ఫ్లైఓవర్ వద్ద నేషనల్ హైవే లోకి వెళ్లాలి.ట్రాఫిక్ నిబంధనలు పోలీసులు ఫైన్ వేస్తారనే భయంతో కాకుండా – మీ భద్రత కోసం, మీ కుటుంబ భవిష్యత్తు కోసం తప్పనిసరిగా పాటించండి.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com